RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు
- తెలంగాణ దినపత్రిక యాజమాన్యం

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :187 మంగళవారం , అక్టోబర్ 28, 2025, పేజీలు -20 వెల :5/-

## నేటి నుంచి ఎస్ఐఆర్ షురూ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దొంగ ఓట్లను గుర్తించడానికి, వాటిని సరిచేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనే కొత్త కార్యక్రమాన్ని మొదలుపెట్టబోతున్న విషయం తెలిసిందే. తాజాగా.. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయవంతంగా పూర్తయిందని స్పష్టం చేసింది. మరో 12 రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించబోతున్నట్లు తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, గోవా, పుదుచ్చేరి, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, లక్షద్వీప్‌లలో మంగళవారం నుండి ఎస్ఐఆర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) -మిగతా2లో




## పథకాలపై నివేదికలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తికానున్న సందర్భంగా వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలపై నివేదికలు ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హామీల అమలుకు ఎంత ఖర్చవుతుంది, ప్రభుత్వంపై పడే అదనపు ఆర్థిక భారమెంత,



నిధులను ఎలా సమకూర్చాలి వంటి అంశాలపై రోడ్‌మ్యాప్ రూపొందించాలని సూచిం చారు. ఈ నివేదికల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను ప్లాన్ చేసుకో వచ్చని భావిస్తున్నట్లు సమాచారం.



## 'హస్తం' గుర్తుతోనే హైదరాబాద్ అభివృద్ధి

### గతంలో కాంగ్రెస్ హయాంలోనే పరిశ్రమలు ఏర్పాటు
### 'జూబ్లీహిల్స్' కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండి
### ప్రచారంలో మంత్రి సీతక్క వెల్లడి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 'హస్తం' గుర్తుతోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, ఇంకా చెందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా సోమవారం కృష్ణ కాంత్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ మహానగర అభివృద్ధికి కాంగ్రెస్ చేసిన కృషిని ఓటర్లకి గుర్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. పిల్లల ఎదుగుదలలో తల్లి పడే తపన, తండ్రి పడే కష్టం ఎంత ఉంటుందో హైదరాబాద్ ఎదుగుదలలో కాంగ్రెస్ కష్టం కూడా అంతే ఉందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను నెహ్రూ, ఇందిరా గాంధీ ఏర్పాటు చేశారని అన్నారు. హైదరాబాద్‌లో వందలాంది ప్రభుత్వ రంగ సంస్థలు, -మిగతా2లో

## సేవ్ ఫిలిం ఛాంబర్ బ్రింగ్ బ్యాక్ ద గ్లోరీ..

### సినీ ప్రముఖుల కొవ్వొత్తుల ర్యాలీ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్‌ను చిత్ర పరిశ్రమకు సంబంధించి తప్ప, వేరే వాటికి ఉపయోగించకూడదని 'సేవ్ ఫిలిం ఛాంబర్ బ్రింగ్ బ్యాక్ ద గ్లోరీ' పేరుతో సోమవారం -మిగతా2లో

## న్యాయవాదిపై కోర్టు ధిక్కార కేసు.. నిరాకరించిన సీజేఐ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తనపై దాడి చేసిన న్యాయవాదిపై కోర్టు ధిక్కార కేసు నమోదు చేసేందుకు సిజెఐ జస్టిస్ బి.ఆర్. గవారు నిరాకరించారని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. న్యాయవాదికి వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు సిజెఐ తిరస్కరించారని పేర్కొంది. కోర్టులో నినాదాలు చేయడం, వస్తువులను విసిరేయడం కోర్టు ధిక్కరణ చర్యల కిందకు వస్తాయని జస్టిస్ సూర్యకాంత్ ,జస్టిస్ జోమాల్య బాగ్చి లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అయితే చట్టప్రకారం కేసు కొనసాగించాలా వద్దా అనేది సంబంధిత న్యాయమూర్తిపై ఆధారపడి ఉంటుందని వెల్లడించింది. ధిక్కార నోటీసు జారీ చేయడంతోన్యాయవాదికి అనవసరమైన ప్రాముఖ్యత లభిస్తుందని, ఘటన కాలపరిమితి పెరుగుతుందని పేర్కొంది. ఘటన సహజ మరణం పొందేలా చూడాలని తెలిపింది.సిజెఐపై దాడికి పాల్పడిన -మిగతా2లో

## తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు మంత్రి ఉత్తమ్. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ. 1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొన్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెళ్లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. -2లో

## మార్కో రూబియోతో జైశంకర్ భేటీ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మలేషియా రాజధాని కౌలాలంపూర్ వేదికగా ఏషియాన్ సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో భారత్ తరుపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను జైశంకర్ కలిశారు -మిగతా2లో

## మొంథా తుపాను ఎఫెక్ట్..

### తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు తుఫాన్ ఎఫెక్ట్ తో రైతులు విలవిల



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రానికి మరో మూడు రోజులు అత్యంత భారీ వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం మొంథా తుపానుగా మారిందని తెలిపారు. మొంథా తుపాను కాకినాడకి 570 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 600 కిలోమీటర్ల పరిధిలో కేంద్రీకృతం అయిందని చెప్పుకొచ్చారు. మంగళవారం ఈ తుపాను ఉత్తర వాయవ్య దిశలో కదిలి తీవ్ర తుపానుగా మారనుందని పేర్కొన్నారు. ఈ తీవ్ర తుపాను మంగళవారం రాత్రి, లేదా బుధవారం ఉదయంలోగా మచిలీపట్నం, కళింగపట్నం ఇంచుమించు.. కోస్తాంధ్రప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. తుపాను తీరం దాటే సమయంలో 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. తుపాను ప్రభావంతో ఈరోజు(సోమవారం) నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, -మిగతా2లో

### కట్టింగ్ మాస్టర్‌గా మారిన సీఎం రేవంత్ రెడ్డి 2

### కాంగ్రెస్ గెలిస్తే.. రౌడీ షీటర్లకు ప్రత్యేక కార్పొరేషన్ 2

## ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలి.. బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల -మిగతా2లో

## బీఆర్ఎస్‌పై ఎన్నికల ఆర్వోకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు సోమవారం కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తూ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి పేరు, ఫొటోలతో కూడిన ఓటర్ స్లిప్స్ సైతం పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. -మిగతా2లో

## సైబర్ క్రైమ్: అమ్మాయి పేరుతో రూ.10 లక్షలు టోకరా




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సైబర్ నేరగాళ్లు రోజు రోజుకీ కొత్త మార్గాలు వెతుక్కుంటున్నారు. జనాల్ని మోసం చేసేందుకు రకరకాలుగా స్కెచ్‌లు వేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ వ్యక్తి సైబర్ క్రైమ్ బారీన పడి దాదాపు రూ. 10 లక్షలు నష్టపోయాడు. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో అతడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. లంగర్‌హౌస్‌కు చెందిన 42 ఏళ్ల వ్యక్తి నుంచి రూ. 10 లక్షలు కాజేశారు. సాయిప్రీతి అనే పేరుతో బాధితుడితో ఛాటింగ్ చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో పెట్టుబడి పెట్టించారు. బాధితుడు పలు దఫాలుగా రూ. 10 లక్షలు పెట్టుబడి పెట్టాడు. లాభాలు విత్‌డ్రా కాకపోవడంతో అతడు మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

## న్యాయవాదిపై కోర్టు ధిక్కార కేసు..నిరాకరించిన సీజేఐ

**-మొదటి పేజీ తరువాయి:** సిజెఐపై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై ధిక్కార చర్య తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం నేడు విచారించింది. ఇటువంటి ఘటనలను నివారించేందుకు మార్గదర్శకాలు రూపొందించడాన్ని పరిశీలిస్తామని తెలిపింది. వివిధ కోర్టుల్లో జరిగిన ఇటువంటి సంఘటనల వివరాలను క్రోడీకరించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది. అక్టోబర్ 6న విచారణ జరుగుతుండగా కోర్టు గదిలో సిజెఐపై న్యాయవాది షూ విసిరిన సంగతి తెలిసిందే. ఈ చర్యను వ్యతిరేకిస్తూ బార్ కౌన్సిల్ అతని లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేసింది.

## తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

**-మొదటి పేజీ తరువాయి:** పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్‌హౌస్ 30 మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగం తగ్గి, నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర కేబినెట్ ముందుకు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ప్రణాళిక తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు సాగునీటిని, హైదరాబాద్‌కి తాగునీటిని సరఫరా చేయడమే తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

## మార్కో రూబియోతో జైశంకర్ భేటీ

**-మొదటి పేజీ తరువాయి:** మలేషియా రాజధాని కౌలాలంపూర్ వేదికగా ఏషియాన్ సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో భారత్ తరుపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను జైశంకర్ కలిశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు, ద్వైపాక్షిక సంబంధాలు, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులపై జైశంకర్-రూబియో చర్చించారు. ఈ మేరకు జైశంకర్ ఎక్స్‌లో కీలక పోస్ట్ చేశారు. రెండు దేశాల మధ్య కీలక చర్చలు జరిగినట్లుగా పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా పంచుకున్నారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తుందని భారత్ పై ట్రంప్ అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ సదస్సుకు యూఎస్ ప్రెసిడెంట్ ట్రంప్ హాజరయ్యారు. అదే విధంగా పీఎం మోడీ హాజరవుతారని, ట్రంప్-మోడీ సమావేశమవుతారని వార్తలు పుకార్లు చేశాయి. అయితే బీజీ షెడ్యూల్ కారణంగా ప్రధాని మోడీ గైర్హాజరయ్యారు. ఏషియాన్ సదస్సుకు పీఎం మోడీ వర్చువల్ హాజరయ్యారు.

## మొంథా తుపాను ఎఫెక్ట్..

**-మొదటి పేజీ తరువాయి:** నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉండే అవకాశాలు ఉన్నాయని వివరించారు. మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. మంగళవారం, బుధవారం భారీ నుంచి అతి భారీ వర్ష సూచన ఉండే అవకాశం ఉందని వివరించారు. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు ప్రకటించారు. మంగళవారం 19 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని వెల్లడించారు. బుధవారం ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని ప్రకటించారు. అలాగే, ఎల్లుండి బుధవారం నిర్మల్, మంచిర్యాల, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు భారీ వర్ష సూచన ఉండే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌పై ఎన్నికల ఆర్వోకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీలు

**-మొదటి పేజీ తరువాయి:** బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటర్ పోల్ చిట్టీలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్టే.. ఇప్పుడూ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ ఫోజులు కొడుతున్నారని ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజాయితీగా ఎన్నికల్లో గెలిస్తే హర్షిస్తామని.. బీఆర్ఎస్ నేతలు సునీత మంచి కోసం పని చేయాలన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. 'ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం సరికాదు. చర్చిలలో ప్రచారం చేయడం తప్పు. పోల్ స్లిప్స్ పంచితే చర్యలు తీసుకోవాల్సిందే. జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దొంగ దారిలో గెలిస్తే చర్యలు తప్పకుండా ఉంటాయి' అని హెచ్చరించారు.

## నేటి నుంచి ఎస్ ఐ ఆర్ షురూ

**-మొదటి పేజీ తరువాయి:** ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి)జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ చేపట్టనున్న 12 రాష్ట్రాల్లో 51కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, మొత్తంగా 5.33లక్షల బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ)లను పనిచేయనున్నారని ప్రకటించారు. వీరితో పాటు రాజకీయ పార్టీలు 7లక్షల మంది బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఎ) నియమించనున్నాయని, బిఎల్ఓ, బిఎల్ఎలకు మంగళవారం నుండి నవంబర్ 3 వరకు ముద్రణ, శిక్షణ ప్రారంభమవుతుందని, ఆతర్వాత నవంబర్ 4 నుండి డిసెంబర్ 4 వరకు ఇంటింటి గణన ఉంటుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలను డిసెంబర్ 8న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలను, ఫిర్యాదులను డిసెంబర్ 9 నుండి 2026 జనవరి 8 వరకు స్వీకరిస్తామని, విచారణ జనవరి 31 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. తుది ఓటర్ల జాబితా ఫిబ్రవరి 7న ప్రచురించబడుతుందని సిఇసి జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. దేశ వ్యాప్తంగా ప్రతీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో సవరణలు తప్పనిసరి అని పేర్కొంది. గతంలో 21 ఏళ్ల క్రితం ఓటర్ల జాబితా సవరణ జరిగిందని గుర్తుచేసింది. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఈ అర్ధరాత్రి నుంచే ఓటర్ల జాబితా సీజ్ చేస్తామని సీఈసీ కీలక ప్రకటన చేసింది. మరోవైపు ఈ కార్యక్రమాన్ని విపక్షాలు వ్యకిరేకిస్తున్న విషయం తెలిసిందే.

## 'హస్తం' గుర్తుతోనే హైదరాబాద్ అభివృద్ధి: మంత్రి సీతక్క

**-మొదటి పేజీ తరువాయి:** ప్రభుత్వ రంగ సంస్థలు, అనుబంధంగా వేలాది కంపెనీలు, లక్షలాది ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ కృషి ఫలితమేనని మంత్రి సీతక్క అన్నారు. చిన్న, మధ్య తరహ పరిశ్రమ జాతీయ పరిశోధనా శిక్షణ సంస్థ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడలో ఉందని చెప్పారు. 1960లో తొలి ప్రధాని ఇక్కడ ఏరి కోరి ఏర్పాటు చేశారని తెలిపారు. దీని వల్ల మన చుట్టు పక్కల వేలాది చిన్న మధ్య తరహ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, తద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. కేంద్రీయ విద్యుత్ శిక్షణా సంస్థ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోనే 1960లో తొలి ప్రధాని నెహ్రు ఇక్కడ ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పట్లో దేశంలో ఎక్కువగా కరెంటు లేదని, అయితే ఇంటింటికి విద్యుత్ సరఫరా చేయాలన్న సంకల్పంతో నెహ్రు జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడలో కేంద్రీయ విద్యుత్ శిక్షణా సంస్థను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించారని వివరించారు. దీంతో దేశ మంతా వెలుగులు నిండాయని, ఇప్పుడు మన రేవంత్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని చెప్పారు. మంత్రి సీతక్క వెంట ఎమ్మెల్యే నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా కృష్ణ కాంత్ పార్కులో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. స్థానిక వీధి వ్యాపారులతో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఆప్యాయంగా పలకరించి వారి సాధక బాధకాలు తెలుసుకున్నారు. వీధి వ్యాపారులు, వాకర్స్ విజ్ఞప్తి మేరకు సరదాగా కాసేపు టీ, పూలు విక్రయించారు.

## సేవ్ ఫిలిం ఛాంబర్ బ్రింగ్ బ్యాక్ ద గ్లోరీ..

**-మొదటి పేజీ తరువాయి:** సోమవారం సినీ ప్రముఖుల కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసనకు నటులు మురళీ మోహన్, సురేష్ బాబు, శివాజీ రాజా, జెమినీ కిరణ్, అశోక్ కుమార్, ఏడిద రాజా, బసిరెడ్డి, విజయేందర్ రెడ్డి, నరసింహారావు, శివనాగేశ్వరరావు, చంటి అడ్డాల తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడారు. ఆనాడు తెలుగు చలనచిత్ర పరిశ్రమను మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు తీసుకురావాలనే ఉద్దేశంతో ఫిలిం నగర్ సొసైటీలో ఫిలిం ఛాంబర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఇక్కడి స్పేస్ పూర్తిగా చిత్రపరిశ్రమ అవసరాల కోసమే ఉపయోగపడాలని డిమాండ్ చేశారు. నటుడు మురళీ మోహన్ మాట్లాడుతూ.. చెన్నై నుంచి హైదరాబాద్ చిత్ర పరిశ్రమ రావటానికి ఫిలిం నగర్ సొసైటీలో ఫిలిం ఛాంబర్‌ను ఇచ్చారని.. ఇది కట్టి నలభై ఏళ్లు అయిందని చెప్పారు. దీనిని చిత్ర పరిశ్రమకు సంబంధించి తప్ప, వేరే వాటికి ఉపయోగించకూడదని కోరారు.టాలీవుడ్ నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ.. చిత్ర పరిశ్రమ స్థిరపడటం కోసం ఇక్కడ ఫిలిం ఛాంబర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ఒక్కొక్కటిగా ఇండస్ట్రీ కోసం నిర్మాతల సౌకర్యాల కోసం, అనేక ఆఫీసులు ఈ క్లాంప్లెక్స్‌లో ఏర్పాట్లు అయ్యాయని చెప్పారు. అభివృద్ధి జరిగితే అది చిత్రపరిశ్రమకే ఉపయోగపడేలా ఉండాలని చెప్పారు. ఫిలిం ఛాంబర్ అభివృద్ధిపై సినీ పెద్దలు అందరూ కలిసికట్టుగా అందరికీ అమోదయోగ్యంగా ఉమ్మడి నిర్ణయం తీసుకోవాలన్నారు.

## కట్టింగ్ మాస్టర్‌గా మారిన సీఎం రేవంత్ రెడ్డి

**-మొదటి పేజీ తరువాయి:** రేవంత్ రెడ్డి క్యాబినెట్ కచ్చితంగా దండుపాళ్యం ముఠానే అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పునరుద్ఘాటించారు. ఒక్క సారి కాదు పదిసార్లు తాను ఇదే మాట అంటానని ఆయన స్పష్టం చేశారు. ఉన్న విషయం మాట్లాడితే కొందరు మంత్రులకు ఉలుకు ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ముధోల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత సిందే దీక్షిత్‌తో పాటు ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. మంత్రుల పంచాయతీల పరిష్కారం కోసమే క్యాబినెట్ సమావేశాలు పెట్టుకుంటున్నారని విమర్శించారు. దక్కన్ యాజమాన్యాన్ని తుపాకీతో బెదిరించిన వ్యవహారంలో నిగ్గు తేల్చేందుకు సీబీఐ విచారణకు సిద్ధమా..? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. దమ్ముంటే జ్యుడీషియల్ విచారణ జరపాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక్క భవనం కూడా కట్ట లేదు కానీ కటింగ్ మాస్టర్‌గా మారారంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ సంక్షేమ పథకాలకు కటింగ్ పెట్టడం, కేసీఆర్ కట్టిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడం రేవంత్ రెడ్డి పని అంటూ హరీశ్ రావు వ్యంగ్యంగా అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడ లేదని విమర్శించారు. పామాయిల్ ఫ్యాక్టరీ సైతం వెనక్కి పోయిందన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దన్న రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టిందని ఆరోపించారు. యూరియా బస్తా ఇవ్వలేని అసమర్థ సర్కార్ ఇదంటూ ఆయన మండిపడ్డారు. యూరియా బస్తాల కొరతతో పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని సగం...సగం, ఆగం...ఆగం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు సైతం సరిగ్గా ఇవ్వలేక పోతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ విజయం సాధించేలా పని చేయాలంటూ కార్యకర్తలకు హరీశ్ రావు పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లాలోని అన్ని సీట్లు బీఆర్ఎస్ గెలవాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా హరీశ్ రావు దిశానిర్దేశం చేశారు.

## కాంగ్రెస్ గెలిస్తే.. రౌడీ షీటర్లకు ప్రత్యేక కార్పొరేషన్: రాంచందర్ రావు

**-మొదటి పేజీ తరువాయి:** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే రౌడీ షీటర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందేమోనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అనుమానం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోయిందని, జూబ్లీహిల్స్‌లో ఆ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పక్కాగా ఈ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఎన్. రాంచందర్ రావు సోమవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఆయన చెప్పిన ఆరు గ్యారంటీలు ఇవి: జంట నగరాల్లోని రౌడీ షీటర్లపై కేసుల ఎత్తివేత, బెదిరింపులు, దౌర్జన్యాల్పై కేసు నమోదు చేయకపోవడం, వయసు పైబడిన రౌడీ షీటర్లకు నెలకు యాభై వేల రూపాయల పెన్షన్, రౌడీ షీటర్ల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, భూకబ్జాలు, సెటిల్మెంటర్లకు ప్రత్యేక లైసెన్స్ జారీ ఆరో గ్యారంటీ అని ఆయన తెలిపారు.

**గన్ కల్చర్ పెరిగింది..**

తెలంగాణలో ఎటువంటి రాజ్యం కావాలన్నది జూబ్లీహిల్స్ ఓటర్లు నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో గన్ కల్చర్, హింస పెరుగుతుంటే, మరోవైపు కాంగ్రెస్ మజ్లీస్ పార్టీతో కలిసి శాంతి-భద్రతలను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. శాంతి-భద్రతల పరిస్థితులపై తాను ఇదివరకే డిజిపికి లేఖ రాశానని ఆయన గుర్తు చేశారు. చాదర్‌ఘాట్ ఘటన జరగక ముందే తాను ప్రభుత్వాన్ని హెచ్చరించానని అన్నారు. ప్రభుత్వ నిర్లక్షం స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులను, ఉద్యోగులను, విద్యార్థులను, సామాన్యులను ఆదుకోవడం లేదని, చివరకు పోలీసులకూ రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అమర వీరుల పట్ల కూడా అన్యాయం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసినట్లే ప్రస్తుత ప్రభుత్వం కూడా తెలంగాణకు అన్యాయం చేస్తున్నదని రాంచందర్ రావు విమర్శించారు. బిఆర్ఎస్ పూర్తిగా జీరో అయ్యిందని, కారు ఫంక్షర్ అయ్యిందని ఆయన విమర్శించారు. లోగడ మజ్లీస్ గ్యారేజీలో ఉండే కారు ఇప్పుడు బయటకు వచ్చినా ఫంక్షర్ అయ్యిందని, ఆ కారుకు స్టీరింగ్ లేదు, టైర్లు ఊడిపోయాయి, డ్రైవరూ లేరని ఆయన అన్నారు. అటువంటి కారులో నుంచి వచ్చిన వారు ఏమి మాట్లాడినా స్పందించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

## ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలి.. బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

**-మొదటి పేజీ తరువాయి:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. ఇవాళ(సోమవారం) కరీనంగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. పోలీసులపై రౌడీషీటర్లు హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అని ఫైర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్. నెలకు రూ.2,500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయిపటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ

**-కార్తీకమాసం మొదటి సోమవారం ప్రత్యేక అభిషేకాలు అంగరంగ వైభవంగా**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ ఉత్సాహంగా కనిపించింది. తెల్లవారుజామునుండే భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో మహా రుద్రాభిషేకం, సామూహిక అభిషేకాలు, దీపారా ధనలు అంగరంగ వైభవంగా నిర్వహిం చబడ్డాయి. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ అధ్యక్షతన కార్తీకమాస ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించామని, దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని, ఈ రోజు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారని తెలిపారు. అర్చకులు ప్రహల్లాద మాట్లాడుతూ ు కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించామని, ఈ పవిత్ర మాసం మొత్తం ప్రతిరోజు అభిషేక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు.



**ఆలయ చరిత్ర మరియు ప్రత్యేకతలు**

బీగుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం 13వ శతాబ్దంలో నిర్మించబడినదిగా నమ్ముతారు. ఈ ఆలయం “రెండవ శ్రీశైలం” అని భక్తులు ఆరాధించే పవిత్ర స్థలంగా ప్రసిద్ధి చెందింది. ప్రధాన దైవం శ్రీ మల్లికార్జున స్వామి (శివుడు) మరియు ఆయన సహధర్మచారిణి శ్రీ భద్రాంబ అమ్మవారు (పార్వతి దేవి). ఈ ఆలయం తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్పూర్ మున్సిపాలిటీ, బీరంగూడలో ఉంది. ఆలయం సమీపంలోని బీరంగూడ గుట్ట చిన్న కొండపై స్వామివారు స్వయంభూ లింగరూపంలో వెలసినట్లు స్థానికులు విశ్వసిస్తున్నారు. భోగ మహర్షి, బృఘు మహర్షి ల కృషితో ఈ ఆలయం స్థాపించబడిందని పురాణాలు చెబుతున్నాయి. ప్రాచీన కాలంలో ఈ ప్రాంతంలో వీరభద్రుని నాలుగు అడుగుల విగ్రహం ఉండేదని, ఆ కారణంగా ఈ ప్రాంతాన్ని “వీరప్ప” లేదా “బీరప్ప” అని పిలిచేవారని, ఆ పేరు తరువాత “బీరంగూడ”గా మారిందని స్థానికులు చెబుతారు. కాకతీయుల పాలనలో ఈ ఆలయం గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఆలయంలో శ్రీ గణపతి, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ



స్వామి, అమ్మవారి విగ్రహాలు ఉన్నాయి. ప్రతి రోజు నిత్య పూజలు, అర్చనలు, పంచామృతాభిషేకం, అష్టోత్తరం, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు వేడుకలు జరుగుతాయి. అలాగే కార్తీకమాసం మొత్తం భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ఆలయ అంతర్గత మార్గం శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి దారితీస్తుందని భక్తులు విశ్వసిస్తారు. 1980ల దశకంలో ఆలయానికి అభివృద్ధి చెందుతూ విస్తరణ జరిగింది. ప్రస్తుతం ఇది సంగారెడ్డి జిల్లాలో అత్యంత ప్రసిద్ధ శైవక్షేత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్, శ్రీనివాస్, రమేష్ యాదవ్‌తో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# క్లబ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న



పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ లో ఆదివారం రోజున నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొని పూర్వ పాలక వర్గానికి వీడ్కోలు పలికి సన్మానించి ఇటీవల జరిగిన ఎన్నికలలో గెలుపొందిన నూతన పాలకవర్గానికి స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావుఎన్నిక పత్రాలను అందజేసి వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ నూతన పాలకవర్గం సభ్యులు అధికారులు మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్తంభంపల్లి బ్రిడ్జి నిర్మాణంలో పూర్తిగా విఫలమైన అధికార పార్టీ పాలకవర్గం

**-బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి సిపిఎం పార్టీ డిమాండ్.**

బోయినిపల్లి (తెలంగాణ పత్రిక,అక్టోబర్,27)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంభంపల్లి బ్రిడ్జి నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ గత రెండు సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తూ ఈ ప్రాంత ప్రజానికాన్ని, ప్రయాణికుల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, అలాగే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారి పార్టీ ఎమ్మెల్యేలు ఇద్దరు ఉన్నప్పటికీ ఇప్పటివరకు కూడా బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని మండల ప్రజానీకం పక్షాన, ప్రయాణికుల పక్షాన ఈ ప్రభుత్వాన్ని పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ పక్షాన గురిజాల శ్రీధర్,డిమాండ్ చేయడం జరుగుతుంది.. లేనియెడల ఆందోళన నిర్వహిస్తామని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, పార్టీ నాయకులు రామంచా అశోక్, పులి బాబాయ్,తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ గుడికి రూ.51016 విరాళం

**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి లక్ష్మీ దంపతుల చేయుత్న**

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 27, తెలంగాణ పత్రిక

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎల్లమ్మ ఆలయాన్ని గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాతితో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టారు.. ఆలయ నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి లక్ష్మి దంపతులు రూ.51016 నగదును ఆలయ నిర్వాహకులు గౌడ



సంఘ సభ్యులకు సోమవారం వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతకు గుడి నిర్మాణం రాతితో నిర్మాణం చేపట్టడం సంతోషకరమైన విషయమని ఇందుకు తమ వంతు సహాయంగా భాగస్వాములమయ్యామని పేర్కొన్నారు.గ్రామ దేవత ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలపై ఉండాలని గ్రామ దేవతలను వేడుకుంటున్నాను అని వివరించారు ,తన వెంట పందిర్ల లింగం గౌడ్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ నాగుల ప్రవీణ్ గౌడ్, నల్లమల్ల బాలయ్య చింతకింది కిషన్ చింతకింది దేవయ్య గంట దేవయ్య గంట పెద్ద రమేష్ లు ఉన్నారు.

# శుభవార్త దేవాలయ డైనింగ్ హాల్ నిర్మాణానికి మైహోమ్ ఇండ్రస్ట్రీస్ సహాయం

మఠంపల్లి, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రం లో ఉన్న శుభవార్త దేవాలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ కి అనుబంధంగా ఉన్న డైనింగ్ హాల్ నిర్మాణం కోసం స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు శుభవార్త దేవాలయం ఫాదర్ రాజారెడ్డి, కమిటీ సభ్యులు చిన్నపరెడ్డి తెలిపారు. ఇట్టి 15 లక్షల చెక్కు ని సంస్థ యూనిట్ హెడ్ యన్ శ్రీనివాసరావు అందచేసి మాట్లాడుతూ సంస్థ సామాజిక కార్యక్రమములలో భాగంగా గతంలో కూడా శుభవార్త దేవాలయం నందు సుమారు 24 లక్షల రూపాయలు తో దేవాలయం ప్రాంగణంలో సిసి ఫ్లోరింగ్ మరియు డైనింగ్ హాల్ కోసం సీసీ ఫ్లోరింగ్ పనులు చేసినట్లు తెలిపారు.



పరిసర గ్రామాల అభివృద్ధి కోసం గ్రామస్తుల సహకారాలతో సంస్థ సామజిక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమము లో సంస్థ జి యం శ్రీరామ్, ఏ. జి. యం శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాళీమాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో జై మహాకాళి పూజా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళీమాత ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలలో భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జై మహాకాళి పూజ కమిటీ అధ్యక్షుడు సనాతన్ బిస్వల్, ప్రహ్లాద్ సాహు, సరాజ్ నాయక్, ధృబ చరణ్ మాలిక్, ప్రఫుల్ల కుమార్, బదల్ రైతు, సుశాంత బెజాయ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు - ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రికదమ్మపేట(అక్టోబర్ 27):

దమ్మపేట మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పరిశీలించారు. కొద్ది రోజుల క్రితం డివైడర్ గోడ నిర్మాణం పూర్తి కానీ వద్ద సెంట్రల్ లైటింగ్ కరెంట్ స్థంభంను జె.సి.బి వాహనం ఢీ కొట్టడంతో పోల్ పడిన ఘటన పై పనుల్లో నాణ్యత లేదని వార్తా కథనాలలో రావడం, ఆ సమయంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం దమ్మపేట జయలక్ష్మి టాకీస్ వద్ద సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన తదనంతరం ఆయన మాట్లాడుతూ త్వరగా పూర్తయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించిందని పనులు నాణ్యతతో చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. పనుల్లో నిర్లక్ష్యం చూపినా, నాణ్యత తగ్గించినా సహించేది లేదని స్పష్టంగా కాంట్రాక్టర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల సర్వేశ్వరరావు, పగడాల కృష్ణ, దాసరోజు బ్రహ్మం తదితరులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థుల తో సైకిల్ ర్యాలీ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 27)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో సోమవారం రోజు తేదీ 27 10 2025 రోజున పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా బోయినిపల్లి ఏఎస్ఐ ఆర్ మల్లేష్, ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అలాగే ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ గంగాధర రోడ్డు ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, స్కూల్ కరస్పాండెంట్ బిల్ల ఆనందం,పాల్గొన్నారు.

## పాఠశాలలను తనికి చేసిన మండల విద్యాధికారి



లింగంపేట్ అక్టోబర్27(తెలంగాణ పత్రిక):

లింగంపేట్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎక్కపల్లి, ప్రాథమిక పాఠశాల ఎక్కపల్లి తండా, ప్రాథమికొన్నత పాఠశాల సజ్జన్ పల్లి పాఠశాలలను మండల విద్యాధికారి షౌకత్ సందర్శనలో భాగంగా రావడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాల యొక్క అన్ని పాఠశాల రికార్డులను పరిశీలించడం జరిగింది. ఎఫ్ ఎల్ ఎన్ మిడ్ లైన్ టెస్ట్ కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలనీ తెలపడం జరిగింది. ఉచిత పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలనీ, అలాగే సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్ష ఏవిధంగా జరుగుతుంది అనే విషయాలను చూడడం జరిగింది. వంట గది పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని తినడం జరిగింది.

## లకుబికిక్కు దక్కేది ఎవరికో మద్యం దుకాణాలు

సంగారెడ్డి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......



సంగారెడ్డి జిల్లాలో మద్యం దుకాణాలలో జరిగినటువంటి టెండర్ లక్కీ డ్రా లో సంగారెడ్డి పట్టణానికి చెందిన రాజేశ్వర్ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. జె ఆర్ గార్డెన్ లో జరిగిన మద్యం దుకాణాల లాటరీలో రాజేశ్వర్ కు మూడు దుకాణాలు దక్కాయి. మొత్తం 24 దుకాణాలకు టెండర్లు వేయగా, 1,3,8 నంబర్ గల దుకాణాలు ఆయనకు వచ్చాయి ఒకేసారి మూడు దుకాణాలు దక్కడంతో రాజేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు. ఎప్పుడు కూడా నేను ఇలాంటి దుకాణాలలో ఇన్ని టెండర్లు వేయలేదు కాబట్టి ఫస్ట్ టైం వేయడంతో మూడు దుకాణం రావడం నా యొక్క అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలపడం జరిగినది. సంగారెడ్డి పట్టణానికి చెందిన రాజేశ్వర్ అదృష్టాన్ని పంచుకోవడం లక్కు మరియు కిక్కు లభించేది ఎవరికో అంటే మద్యం దుకాణాల దందా అలాగే నడుస్తుంది కాబట్టి ప్రభుత్వాలు కూడా అలాగే నడుపుతుంటాయి. ఈ సందర్భంలో లెక్కున్న వాళ్ళది కిక్కు మద్యం దుకాణాల టెండర్లలో సంతోషాలు కొందరికి ,దుఃఖాలు కొందరికి.

## బోధన్ మున్సిపల్ కార్మికురాలు ఉదయం పనిచేస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో నాగమ ని అనే మహిళ మృతి

తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్. 27.







నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్మికురాలు ఉదయం తన పనిలో నిమగ్నమై పనిచేస్తుండగా ఉదయం 5.39. బోధన్ ఆర్టిసి డిపో నుండి సంగారెడ్డి ఎక్స్ప్రెస్ బస్సు బయలుదేరి వెళ్తుండగా అంబేద్కర్ చౌరస్తాలో తన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ అంబేద్కర్ చౌరస్తాలో తన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికురాలని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే పడి బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇక్కడ వైద్యులు నిజాంబాద్కు తీసుకెళ్లాలని సూచించడంతో ఆ వైద్యురాలు నిజాంబాద్ కి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది ఇట్టి మహిళకు మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్ ఈమె కుటుంబానికి తగిన సహాయం ఆర్టీసీ వాళ్ళ నుండి ఆమె కుటుంబ సభ్యులకి న్యాయం చేయాలని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హాలో విద్యార్థి చలో కలెక్టరేట్

-బిఆర్ఎస్వి నాయకులు నల్లగాష హరీష్ యాదవ్.

హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)





బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఈ నెల 29న బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశానుసారం "హలో విద్యార్థి చలో కలెక్టరేట్" ముట్టడి కార్యక్రమం. చేపడతామని బిఆర్ఎస్వి నాయకులు నల్లగాష హరీష్ యాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. వారు మాట్లాడుతు.... పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి..విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు.. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు అని అన్నారు.

# భిక్నూర్ మండలంలో పెచ్చుమీరుతున్న అక్రమ కట్టడాలు

-అడ్డుకట్ట వేయని అధికార యంత్రాంగం!
-పర్యవేక్షించాల్సిన అధికారులే అడ్డదిడ్డంగా వ్యవహారిస్తున్న తీరు
-నిబంధనలను బేఖాతరు చేస్తూ ఆస్తి మార్పిడి ప్రక్రియలు..
-పర్యవేక్షణ కొరవడి కనుమరుగవుతున్న ప్రభుత్వ స్థలాలు
-ఈ విషయంలో ప్రజావాణిలో పెరుగుతున్న ఫిర్యాదులు



భిక్నూర్, అక్టోబర్ 27 ( తెలంగాణ పత్రిక )

భిక్నూర్ మండలంలో ప్రభుత్వ స్థలాలు, నాలాలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాల బెడద రోజురోజుకు పెరిగిపోతోంది. స్థానిక ప్రజాప్రతినిధులు, కొందరు రెవెన్యూ, పంచాయతీ అధికారుల అండదండలతో అక్రమార్కులు యథేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, ఆస్తి మార్పిడి ప్రక్రియల్లో అధికారులు నిబంధనలు పాటించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమ కట్టడాలకు అడ్డూ అదుపూ లేదు..**

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ నిర్మాణాలు వెలుస్తున్నాయి. రహదారులను ఆక్రమించడం, నాలాలను పూడ్చి కట్టడాలు నిర్మించడం వంటివి జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం లేఅవుట్ అనుమతులు తీసుకొని వాటికి భిన్నంగా నిర్మాణం జరుగుతున్నా చూడాల్సిన అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించడం కొసమెరుపు, నివాస ప్రాంతంలో వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నా అధికారులు కళు మూసుకుంటున్నారు. నిర్మాణ దశలోనే అడ్డుకోవాల్సిన పంచాయతీ, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆస్తుల మార్పిడి (మ్యుటేషన్) ప్రక్రియలో పాటించాల్సిన ప్రభుత్వ నిబంధనలను అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలను, వివాదాస్పద భూములను సైతం అక్రమార్కులు రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆ తరువాత సులభంగా ఆస్తి మార్పిడి చేయించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, అక్రమ మార్పిడిలకు పరోక్షంగా సహకరిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

**పర్యవేక్షణ కరవు, రాజకీయ ఒత్తిళ్లు:**

నిబంధనల అమలుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిస్థాయిలో కొరవడింది. తనిఖీలు, ఫిర్యాదుల విచారణ సక్రమంగా జరగడం లేదనే విమర్శ ఉంది. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణల విషయంలో చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించే నిజాయితీ గల అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు పెరుగుతున్నాయని తెలుస్తోంది. దీంతో, అక్రమాలను అడ్డుకునేందుకు ధైర్యం చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోవడమే కాక, భవిష్యత్తులో స్థానిక ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది.

**ప్రజాధనం, ప్రజావసరాలకే నష్టం:**

అక్రమ కట్టడాల వల్ల వర్షపు నీరు నిలిచిపోవడం, మురుగునీటి పారుదల వ్యవస్థ దెబ్బతినడం, రోడ్ల రద్దీ పెరగడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆస్తి మార్పిడి ప్రక్రియలో అక్రమాల కలెక్టర్ ఆఫీస్ వరకు ఫిర్యాదులు వెళుతున్నాయి.

**తక్షణ చర్యలు అనివార్యం:**

అక్రమ కట్టడాలు, ఆక్రమణలను వెంటనే గుర్తించి, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రభుత్వ స్థలాల రక్షణ సాధ్యమవుతుంది, భవిష్యత్తులో పౌరులు ఎదుర్కొనే సమస్యలకు అడ్డుకట్ట పడుతుంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చౌదరిగుడ మూసా కాలనీకి చెందిన తన్వీర్ ఫాతిమా అదృశ్యం

-పాలు తెస్తానని చెప్పి వెళ్లిన తణ్వీర్ ఫాతిమా
-ఆటో ఎక్కి వెళ్లి నట్టు సీసీటీవీ లో గుర్తించిన కుటింబికులు.
-నగరంలోని బహదూర్ పురాకు చెందిన మహమ్మద్ పై పలు అనుమానాలు.
-మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడా మూసా కాలనీకి చెందిన తన్వీర్ ఫాతిమా షాప్ కి వెళ్లి పాలు తీసుకువస్తానని వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని చౌదరిగుడ మూస కాలనీకి చెందిన తన్వీర్ ఫాతిమా షాప్ కి వెళ్లి పాలు తెస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన యువతీ ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కన ప్రాంతాలలో వెతికి బంధువులను సంప్రదించగా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రాయించి నట్లు తెలిపారు. అదృశ్యం అయిన తన్వీర్ ఫాతిమా కోసం ఇంటి ప్రక్కనే ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా తనిఖీ చేయగా తన్వీర్ ఫాతిమా ఆటోలో ఎక్కి వెళ్లినట్లు గుర్తించారు. జరిగిన ఈ ఘటనలో నగరంలోని బహదూర్ పుర కు చెందిన మహమ్మద్ ముస్తఫా పైన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తపరిచారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఘనంగా ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ వ్యవస్థాపక అధ్యక్షుని జన్మదిన వేడుకలు

హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)





ఆల్ ఇండియా స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర సంజయ్ జన్మదిన వేడుకల్ని జమ్మికుంట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించి జమ్మికుంట శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. సంజయ్ తాను చదువుకున్న రోజుల్లో ఎదుర్కొన్నటువంటి సమస్యలను ఏ ఒక్క నిరు పేద విద్యార్థి కూడా ఎదుర్కోవద్దని విద్యా రంగంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అసమానతలను ముందుండి ప్రతి పేద విద్యార్థికి న్యాయం జరిగే విధంగా ప్రశ్నించే గొంతుకగా మారాడు గత ప్రభుత్వంలో విద్యార్థుల పై పడినటువంటి కార్పొరేట్ విద్యాసంస్థల అన్యాయాలను అరికట్టి విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సమస్యలు విద్యార్థులు ఎదుర్కోకుండా ప్రతి విద్యార్థికి అండగా నిలిచాడు. తాను రానున్న రోజుల్లో గొప్ప పదవులను అధిరోహించి విద్యార్థులకే కాకుండా ప్రజలకు కూడా న్యాయం చేసే దిశగా ముందుకు సాగి సేవ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, జమ్మికుంట మండల అధ్యక్షుడు ఆడపు సాయి, ప్రధాన కార్యదర్శి పంజాల హర్షత్, కిరణ్, మహేష్,కుమార్, రాజేష్,ఆదిత్య, సంజీవ్, మౌనిక ,శిరీష, మానస, కళ్యాణి, సుకన్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

– కె రామకృష్ణారెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక.



గండిపేట మండలం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐకాన్ భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించుకోగలుగుతున్నామని ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. రక్తదానం చేయడం వలన ఎంతోమంది ప్రాణాలను కాపాడగలుగుతున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రమాద సమయంలో రక్త దానం వల్ల అనేకుల ప్రాణాలు కాపాడుకోగలుగుతున్నామని, రక్త దానం చేసి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎరుపుల కుమార్, నాయకులు శ్రావణ్ కుమార్, ఐకాన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షురాలు లీలారాణి, సెక్రెటరీ బాల భారతి, నాయుడు, వైద్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం

ముధోల్:27అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన ఎంపీడీవో లవకుమార్ బాధ్యతలనుచేపట్టారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల శ్రీనివాస్,కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, అజీజ్, నజీమ్, దిగంబర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్ గా చెల్పూరి రాము ఎన్నిక

హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

జనగామ జిల్లాలో సెప్టెంబర్ 26 తేదీన జరిగిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన చెల్పూరి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సమక్షంలో జరిగింది. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ శోభన్ పాల్గొని ప్రసంగించారు. సోమవారం రోజున జమ్మికుంటలో రాము మాట్లాడుతూ, నా పైన నమ్మకం పెట్టుకొని నన్ను పత్తి రైతుల రాష్ట్ర కోకన్వీనర్ గా రెండోసారి ఎన్నుకున్నందుకు జూలకంటి రంగారెడ్డి కి, మూడు శోభన్ కి వివిధ జిల్లాల పత్తి రైతులకు ప్రతినిధులకు ప్రత్యేక విప్లవ వందనాలు తెలియజేశారు.



**రాష్ట్ర కమిటీ డిమాండ్స్**

సిసిఐ ద్వారా పత్తికొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి.కాపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలి. రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైన స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలి.రైతులు పండించిన పత్తి మ్యాశ్చర్ తేమ తో సంబంధం లేకుండా సిసిఐ కొనుగోలు చేయాలి. పత్తి దిగుమతి పై ఉన్న 11శాతం సుంకాన్ని కొనసాగించాలి.క్వింటాల్ పత్తికి రూ.10,075 ధర నిర్ణయించాలి.పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవడానికే ధరల వ్యత్యాస పథకం.పత్తి క్వింటాల్కు రూ. 475, బోనస్ చెల్లించాలి.

**ఉద్యమ కార్యాచరణ**

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలతో తడిసి ముద్దయిన పత్తి పంటలు - నష్టపరిహారం ఇవ్వాలని పంటల సందర్శన యాత్రలు.రాష్ట్రవ్యాప్తంగా సిసిఐ రీజినల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు నవంబర్ 10 న వరంగల్,నవంబర్ 17న ఆదిలాబాద్,మహబూబ్ నగర్ నవంబర్ 10 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలని, యాప్ తో నిమిత్తం లేకుండా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని, రైతుల పత్తిని తేమ క్వాలిటీ పేరుతో రిజెక్ట్ చేయకుండా కొనుగోలు చేయాలని సందర్శనలు కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సీసీఐని నీరుగారిచే ప్రయత్నాలను రైతాంగంలో ఎండగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# చేట్ పూజ కోసం పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

రామంతపూర్ డివిజన్ పరిధిలో నివసిస్తున్న బిహారీ వాసులు ప్రతీ ఏటా ఎంతో భక్తి శ్రద్ధలతో చట్ పూజ ను ఘనంగా నిర్వహిస్తారు ఈ పూజ ప్రధానంగా సూర్య భగవానుడి ఆరాధనకు సంబంధించినది రెండు రోజులపాటు జరిగే ఈ పండుగలో ప్రజలు నదులు చెరువులు కాల్వల తీరాలలో పూజలు నిర్వహించి సూర్యోదయం, సూర్యాస్తమయ వేళల్లో ఆరాధన చేస్తారు ఈ సందర్భంగా మహిళలు దీక్ష తీసుకుని ఉపవాసం పాటిస్తారు పూజలో భాగంగా అరటి కొబ్బరి చెరకు పండ్లు తీపి పదార్థాలతో సూర్యుడికి నైవేద్యం సమర్పిస్తారు. భక్తులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, సూర్య భగవానుని కటాక్షం కోరుకుంటారు రామంతపూర్ చెరువు వద్ద



ఈసారి కూడా వందలాది మంది బిహారీ వాసులు పాల్గొని చట్ పూజ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చిన్న చెరువు వద్ద అవసరమైన ఏర్పాట్లు ను లైటింగ్, శానిటేషన్ భద్రతా చర్యలు నీటి సదుపాయాలు వంటి అంశాలను సమీక్షించి పర్యవేక్షిస్తున్నారు కార్పొరేటర్



మాట్లాడుతూ రామంతపూర్ ప్రాంతం వివిధ సంస్కృతులకు నిలయంగా ఉండటమే గర్వకారణం చట్ పూజ వంటి పండుగల ద్వారా సాంస్కృతి సంప్రదాయం బలపడుతుంది అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏఈ మౌనిక వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ సురేష్ సింగ్ భగవాన్ సింగ్, కమలేష్, ఉదయ్ శర్మ, సందీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి పురవీధుల్లో ఆకట్టుకున్న స్వయంసేవకుల కవాతు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 27, ( తెలంగాణ పత్రిక )

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శేరిలింగంపల్లి నగర్ స్వయంసేవకుల పథ సంచలన కార్యక్రమం వైభవంగా, స్ఫూర్తివంతంగా, కన్నులపండుగగా, పాల్గొన్నవారికే కాకుండా చూసేవారికి కూడా ఉత్సాహాన్నిచ్చే విధంగా జరిగి ంది. ముందుగా జరిగిన సమావేశంలో సికింద్రాబాద్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ .అచ్చువెల్లి.భాను ప్రకాశ్, తమ వక్త సందేశంలో భాగంగా మాట్లాడుతూ, హిందూ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించబడింది అన్నారు. సంఘ్ స్వయం సేవకులకు క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నతమైన సద్గుణాలు అలవడే విధంగా శిక్షణనిస్తుంది అన్నారు. సంఘం



అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సమాజసేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చింది అన్నారు. కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక కేంద్రం, శ్రీశైలంలోని ఛత్రపతి శివాజీ స్ఫూర్తికేంద్రం, అయోధ్యలోని భవ్యమైన శ్రీరామ మందిరం సంఘ కృషివల్లనే నిర్మించబడ్డాయి అన్నారు. తిరుమల పవిత్రత ఏడుకొండలు కాక రెండు కొండలకు పరిమితం చేయాలన్న ప్రతిపాదన, రామసేతు విధ్వంస ప్రతిపాదన సంఘ ఉద్యమాలవల్ల ఆగాయి అన్నారు. సంఘ పనిని సమాజమం తాకలిసి వేగంగా ముందుకు తీసుకువెళ్లి భారతదేశాన్ని తిరిగి విశ్వగురువు స్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమ ంలో సికింద్రాబాద్ విభాగ్ సహకార్యవాహ్ .నారాయణ



మూర్తి, కూడా పాల్గొన్నా రు. తరువాత గణవేష్ (యూనిఫామ్) ధరించిన స్వయంసేవక్ లు అందరూ కాళ్ళు, చేతులు ఒకేసారి, ఒకే విధంగా కుదుపుతూ సైనిక కవాతులాగా మనోహరంగా పథసంచలన చేస్తూ, గుల్మోహర్ చౌరస్తా నుడి ప్రారంభము అయి ప్రశాంతి నగర్, బాపు నగర్, గోపీనగర్, నెహ్రూ నగర్ , ఆదర్శనగర్ బస్తీ వీధుల్లో సంచరించారు. సంఘ ఘోష్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వారి మ్యూజికల్ బ్యాండ్ ) లయబద్ధంగా వాదన చేస్తూ పథసంచలనకి అత్యంత ఉత్సాహం ఇచ్చింది. పరమపవిత్ర భగవాధ్వజాన్ని పుష్పాలంకృతమైన వాహనంలో తెచ్చారు. బస్తీవాసులు పూలుచల్లి అడుగడుగునా స్వాగతం పలికారు..

# మీనాక్షి నగర్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

చర్లపల్లి డివిజన్ పరిధిలోని మీనాక్షి నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు అక్కడ జరుగుతున్న రోడ్ వర్క్ నీ ఎమ్మెల్యే దగ్గర వుండి కాలనీ వాసుల తో కలిసి పరిశీలించారు. అక్కడ డ్రైనేజీ గురించి అడగగా వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సురేష్ గుప్త ప్రధాన కార్యదర్శి



నర్సింగ్ రావు కాలని వాసులు బి ఆర్ ఎస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి మద్దతు ధర

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, అక్టోబర్ 27( తెలంగాణ పత్రిక):

సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని, రైతులెవరూ ప్రైవేటు వ్యక్తులకు పత్తిని అమ్ముకుని నష్టపోవద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రోజు చిట్యాల మండలం శాంతినగర్ శివారులోని ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు పండించిన పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ లేకుండా ఉండేలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. సీసీఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జలమండలి డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి జలమండలి డైరెక్టర్ అశోక్ రెడ్డి కలిసి ఉప్పల్ డివిజన్లోని పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొట్టడంతో యువకుడు మృతి



హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక) :

హుజురాబాద్ పట్టణం జమ్మికుంట రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థి సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది.డివైడర్లలో మట్టి పోయడానికి రోడ్డు పై నిలిపి ఉన్న మున్సిపల్ ట్రాక్టర్‌ను వేగంగా వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం మేరకు హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన వేముల అక్షయ్ సాయి 18 అనే యువకుడు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ బీఎస్సీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తన స్నేహితుడిని తీసుకురావడానికి బైక్ పై హుజురాబాద్ నుంచి రంగాపూర్ గ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో హుజురాబాద్ పట్టణంలోని గెలాక్సీ సూపర్ మార్కెట్ ముందు డివైడర్లలో మట్టి పోయడానికి మున్సిపల్ ట్రాక్టర్ నిలిపి ఉంది. వేగంగా బైక్‌పై వస్తున్న అక్షయ్ సాయి నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను గమనించకుండా దానిని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో అక్షయ్ సాయికి తలకు, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన అక్షయ్ సాయిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అక్షయ్ సాయి మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విద్యార్థి మృతితో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ రోడ్డు ప్రమాదం పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవును కలిసిన రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక:

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్ బండ వినీష్ కొంగుల శ్రీధర్ ఏరువ అశోక్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి పరామర్శ

**- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు.**

హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)



గత కొద్దిరోజుల క్రితం మద్రివానిపల్లి గ్రామంలో జిల్లెల్ల మల్లారెడ్డి అనారోగ్యం తో చనిపోగా సోమవారం రోజు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించి మల్లారెడ్డి కుటుంబాన్ని వారి కొడుకు జలెందరుకు ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. మనోధైర్యం కల్పించడం జరిగింది . వారితోపాటు మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, ధర్మకర్త పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి , గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వీరారెడ్డి, రాజీ రెడ్డి,భూంరెడ్డి మైనారిటీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# వి ఎన్ కిచెన్ టీ స్టాల్ ప్రారంభం

-ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వి యన్ కిచెన్ టీ స్టాల్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ కార్యక్రమలో పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ బోడుప్పల్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్ గుర్రాల రామ వెంకటేష్ యాదవ్ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దుర్గ పలువురు స్థానిక ప్రజా ప్రతి నిధులు ప్రముఖులు పాల్గొన్నారు.

# ముధోల్ ఎంపీడీవోగా లవకుమార్



ముధోల్:27అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా లవ కుమార్ సోమవారం నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీవోగా ఎంపికయ్యారు. ఇంతకుముందు ముధోల్ ఇంచార్జ్ ఎంపీడీవోగా శివకుమార్ విధులు నిర్వర్తించారు. ఆయన స్థానంలో ఎంపీడీవోగా లవ కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ . రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణికి 104 ఫిర్యాదులు



నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, తెలంగాణ పత్రిక

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిజామాబాద్ అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయాగౌడ్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం








-మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

-2400 మద్దతు ధరను పొందాలన్నా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..

చిగురుమామిడి, అక్టోబర్27 (తెలంగాణ పత్రిక):

రైతులు కష్టించి పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించకుండా,ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను తాహాశీల్దార్ మద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి మల్లేశం,ఎస్సై సాయి కృష్ణలతో కలిసి చైర్మన్ తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన మొక్కజొన్న ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న 2400రూపాయల మద్దతు ధరను పొందాలన్నారు.ధాన్యాన్ని విక్రయించిన నాలుగు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతుందని,మెట్టప్రాంతమైన చిగురు మామిడి మండలంలో దాదాపు వెయ్యి ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని గుర్తు చేశారు.రైతుల సమస్యను గుర్తించిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రికి రైతులు ,నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కొనుగోలు సెంటర్ వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు.ఖరీఫ్,రబీ సీజన్ లోనూ మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను కొనసాగించాలని రైతులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్,మాజీ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ కుతుబుద్దీన్,బొడిగ పరశురాములు, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి,వంగ కనకయ్య, పూదరి వేణుగోపాల్ , ఎనగందుల లక్ష్మణ్, కానుగంటి సత్యం రెడ్డి, కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ రాగుల శ్రీకాంత్, ఏఈఓలు మహమ్మద్ ఫరూద్దీన్, ఎగ్గోజు సాయికుమార్, సతీష్, ప్రణయ్, రైతులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో మాలిక్యులర్ మోడలింగ్‌పై కార్యశాల

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ టు బీ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో మాలిక్యులర్ మోడలింగ్, వర్చువల్ స్క్రీనింగ్‌పై రెండు రోజుల ఆచరణాత్మక వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. బీ.ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులు, పరిశోధనా స్కాలర్ల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యశాలలో పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్ ప్రధాన శిక్షకుడిగా (రిసోర్స్ పర్సన్‌గా) వ్యవహరించారు. డాక్టర్ సర్దార్ మోల్ సాఫ్ట్ ఐసీఎం అనే ఔషధ పరిశోధనకు సమగ్ర వేదికపై లోతైన పరిచయాన్ని అందించారు. మోల్ సాఫ్ట్ పరిణామ క్రమం, దాని ప్రపంచవ్యాప్త వినియోగదారులు, ఐసీఎం ప్రో



ఫంక్షనాలిటీలు, పాకెట్ డిస్క్, ఐసీఎం-వీఎల్ఎస్, 3డి లిగాండ్ ఎడిటర్ పరిచయం, అలాగే ఆధునిక AI-ML ఆధారిత సాధనాలపై వివరణాత్మక అవగాహన కల్పించారు. అలాగే స్కోరింగ్ ఫంక్షన్లు, ఆర్టీసీఎన్ఎన్ స్కోర్, ప్రేరిత-ఫిట్ డాకింగ్ వంటి అధునాతన ఐసీఎం టెక్నాలజీల గురించి వివరించారు.

“కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొంది ంచడం, పరిశ్రమలో ప్రముఖ మాలిక్యులర్ మోడలి ంగ్ టెక్నాలజీలపై విలువైన అవగాహన కల్పించడం” ఈ కార్యశాల ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న మోల్ సాఫ్ట్ ఇండియా యూజీఎం-2025లో పాల్గొనాలని విద్యార్థులను ఆహ్వానిస్తూ, అందులో పోస్టర్ ప్రజెంటేషన్ పోటీ నిర్వహించనున్నట్టు, విజేతలకు నగదు బహుమతులు మరియు పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేస్తామని డాక్టర్ సర్దార్ తెలిపారు. ఐసీఎం సాధనాల సాయంతో తమ పరిశోధనలను ప్రదర్శించమని విద్యార్థులను ప్రోత్సహించారు.

# పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు







-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న

-ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

-శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు వివిఆర్ బ్యాంకట్ హాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ గోగుల సరిత బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా పలు మున్సిపల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అభిమానులు తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తుంగతుర్తి రవి పిలుపుమేరకు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూల బొకేలు కాకుండా నోటు పుస్తకాలు పెన్నులు బహుమతిగా అందించడం విశేషం అనంతరం ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణిలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు కు ఫిర్యాదు

-సాయి చిత్ర నగర్ లోని అక్రమ గోడౌన్స్ క్యాటరింగ్ షెడ్ లను తొలగించండి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రాజు కు రామంతపూర్ సాయి చిత్ర నగర్ కాలనీవాసులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో సాయి చిత్రానగర్లో అక్రమంగా వెలసిన ఎటువంటి అనుమతులు లేని ప్రజలు నివసించేటటువంటి ప్రాంతంలో గోడౌన్స్ నిర్వహించడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాత్రిపూట గోడౌన్స్కు వస్తున్నటువంటి వెహికల్స్ ధ్వని వలన నిద్ర ఉండడం లేదని వెహికల్స్ నుండి వచ్చే శబ్దాలు లోడింగ్ అన్లోడింగ్ చేసే వ్యక్తులు బాగా తాగి ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే జనవాసాల మధ్య ఇలాంటి



గోడౌన్స్ క్యాటరింగ్ నిర్వహించడం వలన అగ్నిప్రమాదంసంభవించినట్ల యితే ఎవరు బాధ్యత వహిస్తారని గత సంవత్సరం దీపావళి పండుగ నాడు అగ్నిప్రమాదం సంభవించిందని ఆ సమయంలో వచ్చినటువంటి అధికారులు తూతూ మంత్రంగా 5000 రూపాయలు ఫైన్ వేసి చేతులు దులుపుకున్నారని ఫిర్యాదు చేశారు దీనిపై అధికారులు వెంటనే చర్య తీసుకొని జనవాసాల నుండి దూరంగా గోడౌన్స్ షెడ్లు క్యాటరింగ్ తదితర కంపెనీలను తరలించాలని ఆర్.టి.ఐ చట్టం ప్రకారం గోడౌన్ ల అనుమతులు కమర్షియల్ ప్రాపర్టీ టాక్స్అనుమతులు ఎవరిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఎందుకు ఇచ్చారో తెలియజేయాలని కమిషనర్ ను కోరడం జరిగింది వారం రోజుల్లో గోడౌన్స్ క్యాటరింగ్ వారిపై చర్య తీసుకొని శివారు ప్రాంతాలకు తరలించాలని లేనిచో కాలనీవాసులు అందరం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఉప్పల్ జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కాలనీ ప్రధాన కార్యదర్శి వి పరమేశ్వర చారి వేములకొండ సోమశేఖర్ గౌడ్ మల్లయ్య యాదవ్ రామచంద్రారెడ్డి వేణు సీతారాం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
మంగళవారం,
అక్టోబర్ 28 2025
కరీంనగర్



# ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

**-డి.వేణు**

**-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి.**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 27 ( తెలంగాణ పత్రిక )





అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మీ అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు .రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించుకోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని, అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఉపాధి కల్పిస్తాం



జన్నారం మండల ప్రతినిధిఅక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)

ప్రతి నిరుపేదకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని జన్నారం మండలం ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జన్నారం మండలంలోని మల్యాల గ్రామంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఈజీఎస్ పనులు చేయడానికి ఇష్టపడే వారు గ్రామ కార్యదర్శికి పేర్లను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**-మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**-విద్యార్థులతో కూర్చొని పలు అంశాలపై చర్చ**

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**-తంగళ్లపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**

తంగళ్లపల్లి, అక్టోబర్,27, తెలంగాణ పత్రిక:





విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని ఫోటో సింథసిస్ పై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.సందర్శనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతులతో వీడియో కాన్ఫరెన్స్



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)

పంటల కొనుగోలు పై పలు శాఖల అధికారులు రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారని జన్నారం మండలంలోని పొన్కల్ క్లస్టర్ ఏఈఓ త్రి సంధ్య తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పత్తి, మొక్క జొన్న పంటల కొనుగోలుపై మంగళవారం ఉదయం 10 గంటలకు పొన్కల్ రైతు వేదికలో వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు సకాలంలో తప్పకుండా హాజరు కావాలని ఆమె సూచించారు.

# అధిక దిగుబడులను ఇచ్చే హైబ్రిడ్ కూరగాయల సాగుకు ఉద్యాన శాఖ పెద్ద ఎత్తున ప్రోత్సాహకం

**-ఉద్యాన శాఖ అధికారి క్రాంతి కుమార్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 27:-

జాతీయ సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ - 2025 పథకంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఉద్యాన శాఖ కు 1000 ఎకరాల్లో హైబ్రిడ్ కూరగాయల సాగును విస్తరించడానికి లక్ష్యం నిర్దేశించబడింది. తద్వారా కూరగాయల ధరలను నియంత్రించి జిల్లా ప్రజలకు అందుబాటు ధరలలో కూరగాయలు ఉంటాయి. ఈ పథకంలో భాగంగా హైబ్రిడ్ కూరగాయల సాగుకు ఎకరానికి రూపాయలు 9600 ప్రోత్సాహకంగా నేరుగా రైతుల ఖాతాలో జమ చేయబడుతుంది. గరిష్టంగా రైతుకు ఐదు ఎకరాల వరకు అందించబడుతుంది. నాణ్యమైన టమోటా,వంకాయ, మిరప, క్యాబేజీ, కాలీఫ్లవర్ కూరగాయల నారు ఉద్యాన శాఖ చే లైసెన్స్ పొందిన నర్సరీ నుంచి రైతులు తీసుకోవాలి. ఆసక్తి కల రైతులు పట్టా పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డ్ కాపీ మరియు లైసెన్స్ కలిగిన సరైన విత్తన లేదా కూరగాయల నారు బిల్లు, ఎరువులు పురుగు మందుల బిల్లుతో స్థానిక ఉద్యాన విస్తరణ అధికారులను సంప్రదించగలరని ఉద్యాన అధికారి కే క్రాంతి కుమార్ తెలిపారు. క్లస్టర్ ఉద్యాన విస్తరణ అధికారుల సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. బోథ్ భూమయ్య 94402 03768 గుడిహత్నూర్ గణేష్ 7989161259 జైనథ్ సతీష్ 8106048139 తాంసి శైలజ 9492605546

# ఈనెల 30న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. అర్జున్**



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

ఈనెల 30న నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. అర్జున్ పిలుపునిచ్చారు. సోమవారం పటాన్‌చెరులో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలు దొంగ హామీలుగా నిరూపితమయ్యాయని ఆయన విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 78,150 కోట్ల విలువైన స్కాలర్‌షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు కళాశాల యజమానులు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం 1,200 కోట్లు విడుదల చేస్తామని చెప్పినా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన విమర్శించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, పెండింగ్ స్కాలర్‌షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 30న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో జరగనున్న బంద్‌లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు శాంసంగ్ ఫిరోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

**-మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు**

**-నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**-ఐడీఓసీలో A4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా**

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)






మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు.జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని,వాటిలో గౌడ్లకు 9,ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్,అప్లికేషన్లు స్వీకరణ మొదలు పెట్టామని,దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు.మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు.డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు.షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి,ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్,రాజేశ్వర్ రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇటు పదేళ్ల ప్రగతి అటు రెండేళ్ల మోసం

**-కారు కావాలో ? బుల్డోజర్ కావాలో ?**

**-ప్రజలు ఆలోచించండి కార్పొరేటర్ బన్నాల గీత**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక



చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనగర్ కాలనీ ఎల్లారెడ్డి గూడ బూత్ నంబర్ 294, 295, 296 లో ఎల్లారెడ్డి గూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు అనంతరం ప్రచారంలో భాగంగా వారు ఇంటింటికి వెళుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు ఓటు అభ్యర్థన చేస్తూ కారు గుర్తు పై ఓటు వేయాలని కోరడం జరిగింది బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుపై ఓటు వేయాలని పదేండ్ల బిఆర్ఎస్ ప్రగతి పాలనను రెండేళ్ల కాంగ్రెస్ మోసాల పాలనను బేరీజు వేసుకొని ఓటు వేయాలని ఎల్లారెడ్డి గూడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు అడ్డగోలు హామీలు మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిందని గుర్తు చేశారు పదేళ్ల కేసీఆర్ పాలనలో హైదరాబాద్ సంపూర్ణ అభివృద్ధి సాధించిందని నాడు అధికారంలోకి వచ్చిన వెంటనే కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్తు ని ఉచిత మంచినీటిని రజకులకు ,నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు ని అందించిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంచినీకి పెద్ద ఎత్తున బిల్లులు వసూలు చేస్తుందని తెలుపుతూ మరొక్కసారి మీ అందరూ కారు గుర్తుపై ఓటు వేసి సునీత గోపీనాథ్ ను గెలిపించమని అభ్యర్థన చేస్తూ ప్రచారం సాగించారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లాలోని మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక

-డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 27:

ఎ 4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు.డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లో స్వీకరించబడ్డాయి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా,1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో ఎస్సీ సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు.ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## "పోలీసు ఫ్లాగ్ డే "పౌరుల కోసం లఘు చిత్రాలు ఛాయాచిత్రల పోటీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

విధి నిర్వహణలో అంతిమ త్యాగం చేసిన ధైర్యవంతులైన పోలీసు అధికారులను గౌరవించటానికి అక్టోబర్ 21న మేము "పోలీస్ ఫ్లాగ్ డే"ని పాటిస్తాము. ఈ దినోత్సవాన్ని గుర్తుచేసుకుంటూ, తెలంగాణ పోలీసులు "ఆన్లైన్ షార్ట్ ఫిల్మ్ (ఇంగ్లీష్, తెలుగు ఉర్దూ) - ఫోటోగ్రఫీ పోటీ"ని నిర్వహిస్తున్నారు ఈ పోటీలో పాల్గొని, అక్టోబర్ 31, 2025 నాటికి తమ లఘు చిత్రాలు లేదా ఛాయాచిత్రాలను సమర్పించాలని మేము అందరు పౌరులను ఆహ్వానిస్తున్నాము. థీమ్ పోలీసు సంబంధిత ఇటీవలి విథర్ ఇంగ్లీష్, తెలుగు ఉర్దూలో ఉండాలి. పోటీలో పాల్గొనడానికి క్రింది దశలను అనుసరించండి: 1. పాల్గొనడానికి క్రింది లింక్పై క్లిక్ చేయండి. https://forms.gle/9wadwJwG6twPzakG6 2. మీ పేరు ఇతర వివరాలను నమోదు చేయండి. యూనిట్ అధికారులు అగ్ర మూడు లఘు చిత్రాలు ఛాయాచిత్రాలను ఎంపిక చేస్తారు యూనిట్ స్థాయిలో మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేయ బడతాయి.యూనిట్ ఆఫీసర్లు ఎంపిక చేసిన లఘు చిత్రాలు ఛాయాచిత్రాలను ఏ డి జి పి టీజీఎస్పి బి యన్ ఎస్ లకు పంపాలి, వారు రాష్ట్ర స్థాయి మెరిట్ సర్టిఫికెట్ల అవార్డు కోసం మొదటి మూడు ఉత్తమ చిత్రాలు మరియు ఛాయాచిత్రాలను ఎంపిక చేస్తారు.




## వారాల దేవయ్య నటనకు బంగారు నంది అవార్డు




వేములవాడ, అక్టోబర్,27, తెలంగాణ పత్రిక.

ఆదివారము రోజున సాయంత్రం 8 గంటలకు స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సినిమా దూరదర్శన్ యూట్యూబ్ కళాకారులకు అవార్డుల ప్రధానం జరిగింది.ఇందులో వేములవాడకు చెందిన వారాల దేవయ్య నటనకు గాను బంగారు నంది అవార్డు ప్రకటించారు.కార్యక్రమంలో దర్శక నిర్మాత శ్రీ రేలంగి నరసింహారావు. సినీ దర్శకులు పసుపునురి శ్రీనివాస్ ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ మరియు అవార్డుల అధినేత కేవై గిరిరాజు గార్ల ద్వారా వారాల దేవయ్య ను సత్కరించి బంగారు నంది అవార్డును అందజేశారు. ఇట్టి కార్యక్రమంలోఎంతో మంది పేద సినీ టీవీ కళాకారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నందుకు గాను సంస్థ అధినేత కేవై గిరిరాజు గారికి వారాల దేవయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

-కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ

నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 27, తెలంగాణ పత్రిక

మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం నిజామాబాద్ నగర శివారులోని భారతీ గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 102 మద్యం షాపులకు గాను మొత్తం 2786 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు.



ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భారతీ గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు



బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది..

# ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 27

కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో తో కలిసి అదనపు కలెక్టర్ బిఎస్ లత స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి




పరిష్కారానికి చొరవ చూపాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి , శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,వివిధ శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలి

-యస్ ఐ అజయ్ కుమార్ కి విజ్ఞప్తి

-రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

మోతె అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక :

కేంద్ర ప్రభుత్వం 2016 సంవత్సరం లో వికలాంగుల రక్షణ కోసం తీసుకువచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 ను సమర్థవంతంగా అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ యస్ ఐ అజయ్ కుమార్ కు సోమవారం విజ్ఞప్తి చేశారు . సంఘం నేతలతో కలిసి యస్ ఐ అజయ్ కుమార్ ని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి వికలాంగుల అట్రా సిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసిన అనంతరం వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్సై అజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా సమాజంలో వివక్షకు గురి



అవుతూ ఎన్నో అవమానాలు అవరోధాలు ఎదుర్కొంటున్న వికలాంగుల సామాజిక వర్గానికి అండగా నిలబడాలని వికలాంగుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చట్టాలు తెచ్చిన రాష్ట్రంలో వికలాంగులపై రోజు రోజు కు దాడులు ఆకృత్యాలు పెరిగిపోతున్నాయని అభం శుభం తెలియని మానసిక వికలాంగురాళ్లపై అత్యాచారాలు జరుగుతున్నాయని రాష్ట్రంలో గౌరవప్రదమైన ప్రజాప్రతినిధుల స్థానంలో గ్రామస్థాయి నాయకుల నుంచి మొదలుకొని రాష్ట్ర స్థాయి వరకు ఉన్న ప్రజా ప్రతినిధులు వికలాంగులను వైకల్యం పేరుతో దూషించడం దాడులకు పాల్పడుతుండటం తమ వికలాంగుల సమాజానికి ఎంతో బాధిస్తుందని యస్ ఐ కి తెలియజేసి వికలాంగుల రక్షణ కోసం ఉన్న వికలాంగుల హక్కుల చట్టం- 2016 సెక్షన్ 91 సెక్షన్92 ల గురించి మీ పరిధిలో ఉన్న మేరకు అవగాహన కల్పించి చట్టం సమర్థవంతంగా అమలయ్యే విధంగా కృషి చేయాలని యస్ ఐ కి గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజీరాల సుధాకర్ , సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు , సంఘం జిల్లా నాయకులు జిల్లపల్లి శివకృష్ణ , సంఘం నాయకులు బొల్లం లింగయ్య , తదితరులు పాల్గొన్నారు

# విద్యకు పునాది ప్రీ ప్రైమరి

-మండల విద్యాధికారి ప్రభాకర్.

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 27 ధర్మారం

విద్యకు పునాదిలాంటిది పూర్వ ప్రాథమిక విద్య అని మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని చింతలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరి సెక్షన్ ను సోమవారం మధ్యాహ్నం ప్రభాకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయి కంటే ముందుగా పాఠశాల సంసిద్ధత మరియు ఆటపాటలతో కూడిన విద్య పూర్వప్రాథమిక పాఠశాలల్లోనే నేర్చుకుంటారని ఈ స్థాయి విద్యార్థి



విద్యాభ్యాసానికి పునాది అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రీ ప్రైమరి సెక్షన్స్ ని ఆయన ప్రారంభించారు. తమ గ్రామంలో ప్రీ ప్రైమరి సెక్షన్ మంజూరు కావటం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు శ్రీనివాసరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీలత, ప్రీ ప్రైమరి ఇన్స్ట్రక్టర్ స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ తేజా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి : సిపిఎం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని తేజా కాలనీలో వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ పటాన్చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, "తేజా కాలనీ ఏర్పడి 15 సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు మౌలిక సదుపాయాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు" అన్నారు. కాలనీలో ఇంటర్నల్ సీసీ రోడ్లు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు నిలవడంతో రాకపోకలు కష్టమవుతున్నాయని



పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్కు కోట్ల రూపాయల ఆదాయం ఉన్నా, ప్రజల ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. తేజా కాలనీతో పాటు లక్ష్మీనగర్, కావ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఓడీఎఫ్ కాలనీలలో కూడా సీసీ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే తేజా కాలనీ గేటు వద్ద ఉన్న వైన్స్ షాప్ స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. నైట్ షిఫ్ట్ ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైన్స్ పక్కన మందుబాబులు గుంపులుగా కూర్చుని మద్యం సేవించడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నల్లగండ్ల రాజు, నారాయణ, నర్సింలు, యాదగిరి, కృష్ణలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలి

- రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- విధులకు గైర్హాజరైన ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ
- నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

తంగళ్లపల్లి అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)

సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ సూచించారు.తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల పీహెచ్ సీ ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు,ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువు పై ఆరా





తీశారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్, సూపర్వైజర్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవల పై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీజేఎఫ్(డబ్ల్యూ) జిల్లా అధ్యక్షునుకి సన్మానం

- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి

మల్లాపూర్, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (వర్కింగ్) యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా, అప్పం చిన్నారెడ్డి (జనం పవర్ దిన పత్రిక మెట్ పల్లి,ఆర్ సి)ని మరియు రాష్ట్ర ఐపీఎస్ అధికారి ఐజిపి రమేష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నందున, మోర సతీష్ (జ్యోతి తెలంగాణ దినపత్రిక మల్లాపూర్ మండల రిపోర్టర్) ను, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వీరి ఇరువురినీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జలపతి రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం వలన రాబోయే రోజులలో యూత్



కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం నేర్చుకుంటారని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పత్రికేయ మిత్రులలో మరింత ఉత్సాహం పెరుగుతుందని, పత్రికేయులంటే ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధుల లాంటివారని, నిజాన్ని నిర్భయంగా రాయగలిగిన వారే నిజమైన పత్రికేయులని తెలియజేశారు. అదేవిధంగా మల్లాపూర్ మండలం నుండి అప్పం చిన్నారెడ్డి డీజేఎఫ్(డబ్ల్యూ) జిల్లా అధ్యక్షుడు కావడం, మోర సతీష్ ఐజిపి రమేష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మల్లాపూర్ మండలానికి గర్వకారణమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, డైరెక్టర్ నూతిపెల్లి రాజం, శ్రీనివాసరెడ్డి, లక్పతి రెడ్డి, గడ్డం మైపాల్ రెడ్డి, సిరిపురం రవీందర్, గాజుల రాజారెడ్డి, బోదాస్ నరసయ్య, మకిలి శ్రీనివాస్, రామ లక్ష్మణ్, మాట్ల సోమయ్య, గోట్టి పడత రమేష్, తిరుమల రాజేందర్ గౌడ్, ఆనంద్ గౌడ్, క్యాతం సురేష్ రెడ్డి, మండే గంగారెడ్డి, ఎర్ర భూమయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్‌ల ఆధ్వర్యంలో హన్మాజిపేటలో సైకిల్ ర్యాలీ నిర్వహణ

- అమర పోలీసు వీరుల త్యాగాల ను అందరూ స్మరించుకోవాలి
- వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం
- అమరుల త్యాగాలు వెళ్లకట్టలేనివి
- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.

వేములవాడ, అక్టోబర్,27, తెలంగాణ పత్రిక.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్‌ల ఆధ్వర్యంలో హన్మాజిపేట గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని ఎస్ ఐ



వెంకట్రాజం తెలిపారు. హన్మాజిపేట హైస్కూల్ నుండి ప్రారంభం అయి గ్రామం అంతా సైకిల్ పై ర్యాలీగా తిరుగుతూ మనకోసం అమరులు అయినా పోలీస్‌లకు నివాళిగా నినాదాలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ లను స్మరించుకోవటం మన బాధ్యత అని వారి త్యాగాలు వెలకట్టలేని వి అని సమాజం ఎప్పటికి వారి త్యాగాలు మరువబోదు అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు వేములవాడ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీ డ్రా నిర్వహణ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

- జిల్లాలో 101 షాపుల కేటాయింపుకు 4,432 దరఖాస్తులు.

సంగారెడ్డి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపు ను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025–2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమ వారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్. గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపుకు గాను మొత్తం 4,432 దరఖాస్తులు అందాయి. 100 మద్యం షాపుల





కు సంబంధించి ఒక్కో షాపు వారీగా దరఖాస్తు దారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. 100 షాపుల కేటాయింపు పూర్తయింది. ఈ కార్యక్రమం మొత్తం ఫోటో, వీడియో చిత్రీకరణతో సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. షాపు నంబర్–24కు సంబంధించి తక్కువ దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు రీ–నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్ చంద్ర , ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- మారుపాకలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- చివరి గింజ వరకు కొంటాం
- మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

వేములవాడ అర్బన్, అక్టోబర్,27, తెలంగాణ పత్రిక.

వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఐకెపి సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, డైరెక్టర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని రైతులను వివరణ ఇబ్బంది పెడితే వెంటనే సమాచార ఇవ్వాలని ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని వారు అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని వారు సూచించారు, ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాలతో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్టు వారు వెల్లడించారు, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, డైరెక్టర్లు కత్తి కనకయ్య, దైత



కుమార్, విద్యాసాగర్, మాజీ సర్పంచ్ ముడుగే చంద్రశేఖర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు ముడిగి నరేష్ నాయకులు ఎర్రం రాజు, గుగ్గిళ్ళ సత్తయ్య, పండుగ ప్రదీప్, రాములు చంద్రయ్య, మధు, దేవరాజ్, మూదం శ్రీనివాస్, బోనాల రమేష్, దూబ్బల మల్లేశం, తాడే0 శీను బొమ్మ తిరుపతి మరియు మహిళా సంఘ నాయకులు రైతులు .గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## వేములవాడ భీమేశ్వర ఆలయంలో కార్తీక సోమవారం భక్తుల రద్దీ



వేములవాడ, అక్టోబర్,27,తెలంగాణ పత్రిక.

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో కార్తీక సోమవారం పురస్కరించుకొని వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. కార్తీక మాసపు మొదటి సోమవారం అయినందున భీమేశ్వరాలయం సమీపంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్వామివారికి ప్రీతికరమైన కోడెముక్కులు, అభిషేకాలు, గండా దీపం, నిత్య కళ్యాణం, చండీ హెూమం,సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు ఉసిరిచెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి, భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు. ప్రతి కార్తీక సోమవారం శ్రీ స్వామివారికి మరియు అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఆలయ అర్చకులు మరియు వేదపండితులచే వైదికంగా నిర్వహించబడునని అధికారులు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూడాలని ఈవో ఆలయ సిబ్బందికి సూచించారు. భీమేశ్వరంలో ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల గూర్చి భక్తుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

## హెచ్పి పెట్రోల్ బంక్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఏఎంసీ చైర్మన్.



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 27, తెలంగాణ పత్రిక

ఎల్లారెడ్డిపేట మండలం పదిర రాగట్లపల్లె ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్పి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బాల చందర్ రెడ్డి గారి పెట్రోల్ బంక్‌ను సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం షేక్ గౌస్, హెచ్పి సేల్స్ ఆఫీసర్ బలరాం శర్మ , ముఖ్య అతిథులు డాక్టర్ సత్యనారాయణ స్వామి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బాలచందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లాపూర్ నూతన ఎంపీడీవోగా శ్రీకాంత్

మల్లాపూర్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ నూతన ఎంపీడీవోగా ఎల్లలా శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు తీసు కున్నారు. ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ టు ఎంపికైన శ్రీకాంత్ శిక్షణ అనంతరం బాధ్యతలు తీసుకొని మల్లాపూర్‌లో ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకొని ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని నా వంతుగా ప్రజల కు సేవ చేస్తానని అన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్ట్

- నగదు స్వాధీనం–వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం.

వేములవాడ, అక్టోబర్,27, తెలంగాణ పత్రిక.

వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు రామ్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ మరియు దేవయ్యలను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. పేకాట ఆడుతున్న సమాచారం మేరకు హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల ను అదుపులో కి తీసుకొని వారి వద్ద నుండి 40, 210/– రూపాయలు మరియు



ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయటం జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## పోగొట్టుకున్న మొబైల్ ఫోనును వెతికి అప్పగించిన బ్లూ కోల్ట్ పోలీసులు



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 27, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దూమాల గ్రామానికి చెందిన నిమ్మల నరేష్ అనునతుడు తన ఇంటి వద్ద నుండి ఎల్లారెడ్డి పేటకు వస్తుండగా దారిలో తన మొబైల్ ఫోన్ పోగా, ఇట్టి ఫోన్ గురించి పోలీస్ స్టేషన్కు రాగా అట్టి మొబైల్ ఫోను ను టెక్నికల్ సహాయంతో సెల్ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి అక్కడికి వెళ్లి బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ అయిన వి.సాయి విహార్ హెూంగార్డ్ శంకర్‌లు వెతికి బాధితుడికి సోమవారం రోజున అప్పగించినారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి బ్లూ కోల్ట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించినారు.

## ప్రజావాణిలో ఫిర్యాదు వీధి కుక్కల బారి నుండి రక్షించండి

– యువ సబర్మతి యూత్ సభ్యులు



గొల్లపల్లి అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలో గత కొన్ని నెలలుగా వీధి కుక్కలు సంఖ్య ఎక్కువైపోయింది. అవి రాత్రి పగలు తేడా లేకుండా వీధులలో తిరుగుతూ చిన్నపిల్లలను, పెద్దలను కరుస్తున్నాయి ప్రజలు కుక్క కాట్ల వల్ల గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సందర్భాలు ఉన్నాయి, భయంతో, ఆరోగ్య సమస్యలు, ఎదుర్కొంటున్నారు పిల్లలను స్కూల్‌కు పంపడానికీ తల్లి తండ్రులు భయపడుతున్నారు. ప్రజలకు భద్రత కల్పించాలని వీధి కుక్కలను మండల ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని పంచాయతీ కార్యదర్శి ,వెటర్నరీ సహకారంతో వాటికి టీకాలు వేయాలని,భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకున్నారు.

## కోటగిరి ఎంపీడీవోగా విష్ణు పదవీ బాధ్యతలు స్వీకరణ.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 27.



కోటగిరి మండల ఎంపీడీవో గా గూడెల్లి విష్ణు పదవి బాధ్యతలు సోమవారం చేపట్టారు. మహబూబబాద్ జిల్లా కేసముద్రం చెందిన ఆయన గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా ఆరు సంవత్సరాలు టీచర్ ఉద్యోగం చేయడం జరిగిందన్నారు. మండల స్థాయి అధికారులకు గ్రామ స్థాయి అధికారులకు మండల ప్రజలకు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలంగాణ పత్రిక కు వివరించారు.

## పత్తి కొనుగోళ్లు సీసీఐ ద్వారానే జరగాలి

– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి



వాంకిడి, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో సోమవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ, పత్తి కొనుగోళ్లు కేవలం సీసీఐ ద్వారానే జరగాలని డిమాండ్ చేశారు. రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి సరైన అవగాహన లేని కారణంగా స్థానిక వ్యవసాయ అధికారులు దాని పై చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనుమతి లేకుండా మండలంలో ఏర్పడుతున్న దళారుల దుకాణాలు అక్రమంగా కొనుగోళ్లు జరపడంతో రైతులు నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి దళారుల పై వ్యవసాయ మరియు మార్కెట్ కమిటీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొదురుపాక మహేష్, వర్కోల్ రాకేష్, బావునే వికాస్, ఇటాన్కార్ తిరుపతి, దార్మే రాకేష్ తదితరులు ఉన్నారు.

## రైతులకు మద్దతు ధర కోసమే సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

– రైతుల పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం

– రబీ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి పిలుపు

సదాశివపేట, అక్టోబర్ 27,(తెలంగాణ పత్రిక )





సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ రోడ్డులో గల మంజీత్ కాటన్ మిల్ ప్రాంగణంలో సోమవారం నాడు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కేజీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పత్తికి 8 శాతం తేమ ఉంటే క్వింటాల్‌కు రూ 8110 మద్దతు ధర వస్తుందన్నారు. తేమ శాతం 12 ఉంటే క్వింటాల్‌కు 7785 మద్దతు ధర వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డ్ జారీ, మహిళలకు వడ్డీ లేని పావ్ రుణాలు, సన్నా వడ్లకు బోనస్, సన్న బియ్యం పంపిణీ అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్‌లో అనుకూల వాతావరణం కారణంగా పత్తి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులు నిరుత్సాహ పడకూడదని అన్నారు. రబీ సీజన్‌లో నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో రైతులు మొక్కజొన్న, మక్కజొన్న, పెసలు, జొన్నలు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ పంటలు తక్కువ కాలంలో లాభాలను ఇచ్చే అవకాశముందని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనించి తగిన పంటలను ఎంచుకోవాలని, ప్రభుత్వం రబీ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న,తాసిల్దార్ బాలరాజ్, మార్కెట్ కమిటీ అధికారి శ్రీనివాస్, మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మధుకర్ రెడ్డి, కళావతి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఆశిరెడ్డి నాయకులు చింటూ గౌడ్, నగేష్, మంజీద్ కాటన్ మిల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరవకూడదు ఎస్సై దుర్గం మహేందర్

వాంకిడి, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):-





పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్కపల్లి గ్రామంలో గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గం మహేందర్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం చేయడం ద్వారా పోలీసుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని అన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమర వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పోలీసులు కేవలం చట్టం అమలు చేయడమే కాకుండా ప్రజలతో అనుబంధాన్ని పెంపొందించే సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తిప్పాయపల్లెలో పదవి విరమణ మహోత్సవం

– చిట్టంపల్లి సత్యం-మాధవి దంపతులకు ఘన సన్మానం

కొడిమ్యాల అక్టోబర్ 27. తెలంగాణ పత్రిక.





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయపల్లె గ్రామంలోని మండల ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో లోయర్ ప్రైమరీ హెడ్మాస్టర్‌గా సేవలందించిన చిట్టంపల్లి సత్యం-మాధవి దంపతుల పదవి విరమణ మరియు సన్మాన మహోత్సవం ఈ రోజు గ్రామంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొడిమ్యాల మండల బీజేపీ ఉపాధ్యక్షుడు బొక్కెన అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సత్యం-మాధవి దంపతులకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా, “సత్యం తిప్పాయపల్లె గ్రామంలో అడుగు పెట్టినప్పటి నుంచి విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో అంకితభావంతో పనిచేశారు. ఆయన తన సొంత ధనంతో పేద విద్యార్థులకు పెన్నులు, కాపీలు అందించడమే కాకుండా, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం కూడా అందించారు. ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తి మా పాఠశాల హెడ్మాస్టర్‌గా ఉండడం మా ప్రగౌరవం,”అని అరుణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి “స్వాగతం సుస్వాగతం” అంటూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిఒచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, “చిట్టంపల్లి సత్యం - మాధవి దంపతులు తమ జీవితాన్ని విద్యా రంగానికి అంకితం చేసారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన వారి సేవలు చిరస్మరణీయమైనవి. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు కోసం చూపిన తపన ఆదర్శంగా నిలుస్తుంది,” అని కొనియాడారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు పూలమాలలు వేసి, సత్యం-మాధవి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పదవి విరమణ సందర్భంగా, సత్యం-మాధవి దంపతులు తమ విద్యారంగ సేవలను గుర్తు చేసుకుంటూ, అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతదే విజయం పాతూరు గోపి

కూకట్‌పల్లి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయ సాధించడం ఖాయమని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతూరి గోపి అన్నారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం నియోజక వర్గానికి విచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును పాతూరు గోపి సోమవారం శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాతూరి గోపి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా అన్నివర్గాల ప్రజలను మోసగించిందన్నారు. రాహుల్ గాంధీ మళ్లీ హైదరాబాద్ వస్తే మొత్తం ఆటోలన్నీ తెచ్చి శంషాబాద్‌లో అడ్డం పెట్టి ఆటో కార్మికుల సమస్యలు వివరిస్తామన్నారు. ఓట్ల కోసం ఆటో ఎక్కిన రేవంత్ రెడ్డి ఓట్లు పడి గద్దె ఎక్కి రెండు ఏండ్లు గడవవానే సమస్యలను మర్చిపోయావా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించాలని, రాహుల్ గాంధీకి ఆటో కార్మికుల బాధ తెలియాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలు ఎక్కి నిరసన కార్యక్రమం చేపట్టామని పాతూరి గోపి తెలిపారు. ఆటో కార్మికులకు బాకీ పడ్డ రూ.24 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగ)అక్టోబర్27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 61దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 19, గృహ నిర్మాణ శాఖకు 10 పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 04, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన

- బాలికలు ఉన్నత చదువులు చదవాలి.
- మంత్రి సీతక్క.

ఏటూరు నాగారం(ములుగు) అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





బాలికలు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు ఏర్పాటు చేసి విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతి బాలిక ఉన్నత చదువులు చదవాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రం లోని మాధవరావు పల్లి గ్రామంలో 2 కోట్ల 30 లక్షల నిధులతో నిర్మించిన కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయము తరగతి గదులు, ప్రయోగశాలలను కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవసరం లేదనే సనాత ధర్మం పాటిస్తూ వంటగదిలకే పరిమితం చేశారని, నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని వివరించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి విద్యా బోధన చేశారని, అప్పటి నుండి ఇప్పటి వరకు మహిళలు విద్యను బోధిస్తున్నారని తెలిపారు. బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఉండాలని ఉద్దేశంతో మహాత్మా గాంధీ సతీమణి కస్తూరిబా గాంధీ పేరుతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకున్న పరిజ్ఞానాన్ని పదిమందికి తెలపడమే గొప్ప విషయమని అన్నారు. తాను సైతం ప్రభుత్వ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించానని, ప్రతి బాలిక తమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేశామని, నేడు బాలికలకు నూతన భవనం నిర్మాణంతో తరగతి గదులు, ప్రయోగశాలల అన్ని సమస్యలు తీరిపోయాయని తెలిపారు. విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయురాలు తమ స్వంత పిల్లల లాగానే విద్యను అభ్యసిస్తున్న బాలికలను చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎడ్యుకేషన్ ఇంజనీర్ అరుణ్ కుమార్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలాన్ని కేటాయించాలి

-తహసిల్దార్ కు గౌడ కులస్తుల వినతి



ముధోల్: 27 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని జాతీయ రహదారి వద్ద సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి స్థలాన్ని కేటాయించాలని సోమవారం గౌడ కులస్తులు తహసిల్దార్ శ్రీలత కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భైంసా - బాసర జాతీయ రహదారిపై ఉన్న సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం రోడ్డు నిర్మాణంలో అడ్డంగా ఉందన్నారు. దీంతో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఉన్న స్థలంలో కాకుండా మరో స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ముధోల్ గౌడ సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుల దురహంకార హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాల డిమాండ్

వాంకిడి/ ఆసిఫాబాద్, అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):-





కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి తలండి శ్రావణి (రాణి) కుల దురహంకార హత్యకు గురైన ఘటన పై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం ఎదుట ఈరోజు ధర్నా చేపట్టారు. శ్రావణిని ఆమె మామ శివార్ల సత్తయ్య పథకం ప్రకారం దారుణంగా హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గర్భిణీ అయిన శ్రావణి కడుపులో ఉన్న శిశువుతో కలిసి హతమయ్యింది. నిందితులు శివార్ల సత్తయ్య, కుమార్, కవిత, భర్త శేఖర్‌లను అరెస్ట్ చేసి, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని, కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా, 5 ఎకరాల భూమి, పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా పాలనాధికారి స్వయంగా గ్రామాన్ని సందర్శించాలని నేతలు కోరారు. ధర్నాలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, సిపిఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కెవిపిఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించాలి

- కొత్తగూడెం ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆళ్ళ మురళి



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక )

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తు నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు రాష్ట్ర ప్రజలందరికీ శీనన్నగా వాళ్ల మనసులో చెరగని ముద్ర వేసిన మన శీనన్న నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఉండాలని పుట్టినరోజును కాంట్రాక్ట్ కార్మికుల సమక్షంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కాంట్రాక్టు ఓబీ ప్రాజెక్టు సెక్రెటరీ జెట్టి మోహన్, అసిస్టెంట్ సెక్రటరీ బూరుగు సతీష్, వాడపల్లి రమేష్ బాబు, మాద శ్రీనివాస్, తిరుపతి ,షరీఫ్,గంగారం, తదితర కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మిడ్ డే మీల్స్

- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం..

మణుగూరు అక్టోబర్ 27, తెలంగాణ పత్రిక.





మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరుల ఆధ్వర్యంలో ప్రతిరోజు భోజనం తెచ్చుకోలేని విద్యార్థుల కొరకు మధ్యాహ్న భోజన పథకాన్ని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సోమవారం ప్రారంభి ంచడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సత్య ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం నుండి కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం ద్వారా విద్యార్థిని విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించడంతో,అడ్మిషన్ల సంఖ్య పెరిగిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్య ప్రకాష్ ను అభినందించారు.కళాశాల మిడ్‌డే మీల్స్ కార్యక్రమం లో మరొక ముఖ్యఅతిథి జిల్లా నోడల్ అధికారి హెచ్ వెంకటేశ్వర రావు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతం పెంచడానికి, విద్యార్థుల ఆకలి తీర్చడానికి లయన్స్ క్లబ్ మరియు కళాశాల బృందం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రశంసిం చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్ సత్య ప్రకాష్, మణుగూరు క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ పెల్లూరిశెట్టి హరిబాబు, రీజినల్ చైర్మన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు, మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, సెక్రటరీ కృష్ణ, ట్రెజరర్ వి కిరణ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండి కుర్షిద్ ఇంజనీర్ ఆదిత్యన్, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ సమ్మయ్య, డాక్టర్ బి వి సత్యనారాయణ, జి నాగేశ్వరరావు, గాజుల రమేష్ మరియు కళాశాల సిబ్బంది,ప్రముఖులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటు ఏసీబీ కి పట్టుబడ్డ గ్రామ పరిపాలన అధికారి ( విఆర్ఓ )





ములకలపల్లి అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయం నందు గ్రామ పరిపాలన అధికారి ( విఆర్ఓ) బానోత్ శ్రీనివాస్ నాయక్ వేముకుంట గ్రామానికి చెందిన ఒక రైతు వద్ద వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి లంచం తీసుకుంటూ ఏసిబి వై రమేష్‌కు పట్టు బడ్డారు విచారణలో రైతు యొక్క వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ చేశాక పట్టా ఇవ్వడానికి రైతు వద్ద 60 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు మొదట నలభై వేల రూపాయలు తీసుకున్నాడు 15000 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం నందు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడ్డాడు అని తెలిపారు ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తప్పకుండా తెలియజేయమని కోరారు కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటాం ఎవరైనా లంచ్ అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా 9154388981 నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయమని కోరారు.

# దళిత మహిళ పై బీహార్‌కు చెందిన రైస్ మిల్ కార్మికులు అత్యాచారం

కామారెడ్డి ,అక్టోబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పత్తి ఏరడానికి చేనులోకి నడుచుకుంటూ వెళుతున్న ఓ దళిత మహిళపై బీహార్ రాష్ట్రానికి చెందిన రైస్ మిల్‌లో పనిచేసే కార్మికులు అత్యాచారం చేసిన ఘటన కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫర్ది పేట గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే ఆదివారం మధ్యాహ్నం పత్తి చేనులో పత్తి ఏరడానికి వెళుతున్న దళిత మహిళను రైస్ మిల్‌లో పనిచేసే కార్మికులు రైస్ మిల్లుకు సమీపంలోనే కాపుకాసి రోడ్డు పక్క పొదల్లోకి లాక్కెళ్లి అత్యాచారానికి ఒడిగట్టారు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ఆమెను స్థానికులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటన పై సోమవారం ఉదయం దళిత సంఘాలు రైస్ మిల్లు వద్ద ఆందోళన నిర్వహించారు. అత్యాచారానికి ఒడిగట్టిన రైస్ మిల్ కార్మికులను అప్పగించాలని, బాధితురాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా బీహార్‌కు చెందిన రైస్ మిల్ కార్మికులు గ్రామంలో అమానవీయ ఘటనలకు పాల్పడ్డారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఘటనకు రైసుమిల్ యజమాని బాధ్యత వహించాలని వారు ఆందోళన చేశారు. దీంతో రైస్ మిల్లు యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు ఘటన స్థలాన్ని సందర్శించి విచారణ ప్రారంభించారు.

# బొల్లారం ఛట్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక





ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించు కొని సోమవారం సాయంత్రం బొల్లారంలో ఏర్పాటు చేసిన ఛట్ పూజా కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉత్తర భారతీయులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అందరికీ సమప్రాధాన్యత ఇస్తున్నా మని తెలిపారు. పటాన్చెరు నియోజక వర్గంలో నివసించే ప్రతి ఒక్కరూ స్థానికులే అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిషన్, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

వాంకిడి,అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):-




వాంకిడి మండలం బాంబర గ్రామపంచాయతీ పరిధిలో గత భారాస ప్రభుత్వ హయం లో నిర్మించిన క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది, గ్రామీణ క్రీడాకారులను వివిధ క్రీడలలో తమ ప్రతిభను వెలికి తీయడానికి మండలాల వారీగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం క్రీడ ప్రాంగణాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశారు. గిరిజన యువకులు జిల్లా రాష్ట్రస్థాయిలలో తమ క్రీడా ప్రతిమను నిరూపించుకోవడానికి గత ప్రభుత్వం క్రీడ ప్రాంగణాల ను ఏర్పాటు చేశారు.బాంబరలో నిర్మించిన క్రీడా ప్రాంగణం నిరుపయోగం గా మారింది, గ్రామీణ క్రీడాకారులకు క్రీడా ప్రాంగణం ఉన్న ఉండి లేనట్టుగా మారింది, ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించవలసిందిగా క్రీడాకారులు కోరుతున్నారు.

# కామారెడ్డిలో కానిస్టేబుల్ ఆత్మహత్య

కామరెడ్డి, అక్టోబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భార్య కాపురానికి రావటంలేదని మనస్తాపం చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి జిల్లా గర్గుల్ శివారులో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితేమద్ది కుంట గ్రామానికి చెందిన రేకులపల్లి జీవన్ రెడ్డి(37) ఏఆర్ కానిస్టేబుల్గా విధులు నిర్వహి స్తున్నాడు. జీవన్ కి ముస్తాబాద్ మండలం మొరాయిపల్లి గ్రామానికి చెందిన చందనతో వివాహం జరిగింది.వీరికి మోక్ష, కృతిక అనే ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. గత రెండు మూడేళ్లుగా దంపతుల మధ్య గొడవలు జరుగగా, ఏడాది క్రితం భార్య తన పుట్టింటికి వెళ్లింది. కాపురానికి రవాలని ఎన్నిసార్లు అడిగినా రాకపోగా ఇటీవలే విడాకుల పత్రాలు పంపించింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన జీవన్ ఇవాళ ఉదయం డ్యూటీకి వెళ్తున్నానని తన బైక్ పై ఇంటి నుంచి బయలుదేరాడు. మార్గం మధ్యలో కామారెడ్డి మండలం గర్గుల్ శివారులోని అడ్లూర్ గోదాం వద్ద ఉన్న రాధస్వామి సత్సంగ బ్యాన్ ఆశ్రమం వెనుకాల పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. అట్టుగా వెళ్లిన గొర్రెల కాపరి పోలీసులకు ఫోన్ చేసి ఇక్కడ మృతదేహం ఉందని చెప్పాడు. గొర్రెల కాపరి సమాచారంతో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి , రూరల్ సీఐ రామన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించి, పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

# అరుదైన ఫొటో ఆరేళ్లు పట్టింది



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

ఈ ఫొటో చూడటానికి ఏదో ఏఐ ద్వారా క్రియేట్ చేసినట్టు ఉంది కదూ ,కానీ ఇది నిజమైన ఫొటో. ఇటాలియన్ ఫోటోగ్రాఫర్ వాలెరియో మినాటో ఈ ఫొటో తీయడానికి ఆరేళ్లు టైమ్ పట్టింది.చంద్రుడు, పర్వతం, బాసిలికా ఒకే సరళ రేఖలో వచ్చిన తర్వాత ఈ అందమైన ఫొటో తీశాడు. దీని కోసం అతను ఆరేళ్లుగా వెయిట్ చేస్తూ వచ్చాడు. ప్రపంచంలోనే అరుదైన ఫొటోల్లో ఇది కూడా ఒకటి..

# నాశముక్తి భారత్ అభియాన్ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో



గొల్లపల్లి అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలం (మగ్గిడి)లో పిల్లలకి మాదకద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనారోగ్యాలు,పరిణామాలు,కష్టాలను అలాగే నష్టాలను క్లుప్తంగా వివరించారు మాదకద్రవ్యాలు నిర్మూలన అను అంశంపై పిల్లల చేత వ్యాసరచన పోటీ నిర్వహించారు తద్వారా వారికి బహుమతులు ప్రధానం అందజేశారు, పిల్లలచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, కళాశాల అధ్యాపక బృందం సూపర్వైజర్ మామిడాల జ్యోతి, సఖి సిబ్బంది శ్రీ వాణి పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంక్ వాహనదారుల నూతన వ్యాపారం మోడల్

**- సెప్టిక్ ట్యాంక్ వాహనాల పై, గోడల పై వాల్ పోస్టర్ల పలు సెల్ ఫోన్ నెంబర్లు అంతా ఒక్కరే వారే రాజు వారే రాణి**

**- అంతా వారు చెప్పిందే రేటు లేదంటే ఫోన్ కట్టు**

కోదాడ : అక్టోబర్ 27 ( తెలంగాణ పత్రిక )



కోదాడ పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ వాహనదారులు అక్రమంగా మలమూత్ర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడే పారవేస్తున్నారు. అలాగే ఇటీవల సామాజిక మాధ్యమాల్లో బయటపడ్డ చిత్రాలు స్థానిక నివాసుల ఫిర్యాదులు అందగా కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ సెప్టిక్ ట్యాంక్ వాహనాలు 7 ఉండగా అందు లో 4, వాహనాలు మాత్రమే పర్మిట్ లో రన్నింగ్ లో ఉన్నాయని మున్సిపాలిటీ వారు తెలిపారు. కానీ మున్సిపాలిటీ రూల్స్ ప్రకారం 5, వేల లీటర్ల కెపాసిటీ ట్యాంక్ క్లినిక్కి తీసుకోవాల్సిన రుసుము 1000 రూపాయలు మాత్రమే కానీ రూల్స్ అతిక్ర మించి ఒకే బ్రాంచ్ గా ఏర్పాటుచేసి 5, 6 ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసి పట్టణంలో పలు వీధులలో వాల్ పోస్టర్ లు, గోడలపై వారి సెప్టిక్ ట్యాంక్ వాహనాలపై పలు వేరు వేరు నెంబర్లు ఏర్పాటు చేసి సెప్టిక్ ట్యాంక్ నిండినచో ఈ నెంబర్ లో కాల్ చేయమంటారు కానీ ఏ నెంబర్ కి కాల్ చేసిన ఒకే వ్యక్తి మాత్రమే మాట్లాడుతారు. ఆ ఒక్కరు అంతా వారే ఒక ట్యాంక్ క్లీన్ చేయాలంటే 5000, 6000 వేలు రూపాయలు డిమాండ్ చేస్తారు.లేదంటే మీ ఇష్టం మరో మాట లేదంటు ఫోన్ పెట్టేస్తారు. తప్పదు అన్నట్టు వారు చెప్పిన రేటుకు సెప్టిక్ ట్యాంకులను క్లీన్ చేయించుకుంటారు. ఇది ఇలా ఉండగా మలిన జలాలను అనుమతి లేని ప్రదేశాల్లో ముఖ్యంగా కాలువలలో మరియు పొలాల సమీపంలో పారబోస్తున్నారు. ఇది పర్యావరణానికి పెద్ద ముప్పు గా మారుతుంది మానవ మలమూత్ర అవశేషాలు భూగర్భ జలాలలో కలవడం వలన నీటి కాలుష్యం పెరుగుతుందని స్థానిక రైతులు పంటలకు కూడా దుష్ప్రభావం ఉంటుంది. కానీ అధికారిక మున్సిపల్ డంపింగ్ యార్డులు మలినజల శోధన కేంద్రాలు కోదాడలో డంపింగ్ యార్డులో లేనందున కొంత మంది డ్రైవర్లు లేదా కాంట్రాక్టర్లు ఇంధనం వ్యయం తగ్గించేందుకు అక్రమ డంపింగ్ పద్దతులు చేస్తు న్నారు. సమాజ శ్రేయస్సు దృష్ట్యా మున్సిపల్ అధి కారులు మరియు తెలంగాణ కాలుష్యం నియంత్రణ బోర్డు (టీజీపీసీబీ) కలిసి చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఉందని. నిబంధనల ప్రకారం సెప్టిక్ వ్యర్థాలు కేవలం లైసెన్స్ పొందిన ట్రీట్మెంట్ ప్లాంట్లోనే ఖాళీ చేయాలి. కానీ కోదాడలో లేనందున సెప్టిక్ ట్యాంక్ వాహనదారులకు సూర్యాపేటలో ఉన్నందున వెయ్యి రూపాయలు ట్యాంక్ క్లినిక్ కి అదనంగా 1000 1500 ఇంధన చార్జీలకు కలిపి 5000 లీటర్ల కెపాసిటీ ట్యాంక్ క్లీన్ చేయడానికి 2500 రుసుమును తీసుకోవాలని మున్సిపాలిటీ నిబంధనలు ఉండగా కోదాడ పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ వాహనదారులు అదే రాజ్యమంటూ రూల్స్ అతిక్రమించి ఫిట్నెస్ లేని వాహనాలతో నయా దందా చేస్తున్నారు.దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# డ్రా పద్ధతి ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు:జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎక్సైజ్ అధికారులు...**

**- హైదరాబాద్ 82, సికింద్రాబాద్ 97 మద్యం షాపుల కేటాయింపు.**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:







జిల్లాలో మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 లోగల డాక్టర్ బాబు జగ్జీవన్ రాం భవన్ లో లాటరీ పద్దతిలో మద్యం షాపుల కేటాయింపు నకు డ్రా పద్ధతి ద్వారా జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ జిల్లాలో 2025- 2027 రెండు సంవత్సరాలకు గాను డ్రా పద్ధతి ద్వారా హైదరాబాద్ ,సికింద్రాబాద్ డివిజన్లలో డ్రా పద్ధతిని పారదర్శకం గా నిర్వహించామని తెలిపారు.సికింద్రాబాద్ డివిజన్ లోని 3022 దరఖాస్తుల అందగా గెజిట్ సీరియల్ నంబర్ ద్వారా 97మద్యం షాపులను కేటాయించడం జరిగిందని అన్నారు.అలాగే హైదరాబాద్ డివిజన్ లో 3201 దరఖాస్తులు అందగా 82 మద్యం షాపులను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో డ్రా పద్ధతి ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. నూతన ఎక్సైజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని మొత్తం 179 మద్యం షాపులకు గాను 6223 దరఖాస్తులు అందగా ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ,వారి సమక్షంలో కలెక్టర్ డ్రా పద్ధతి ద్వారా టోకెన్స్ తీస్తూ మద్యం దుకాణాల కేటాయిం పును ఖరారు చేశామని అన్నారు. డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రాచేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధం గా డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ చేపట్టడం జరిగిందనిఅలాగే పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని అన్నారు.డ్రాలో వరించి మద్యం షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లిం చేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు.ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు,సర్కిల్ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర ఉన్నత అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు డ్రా పద్ధతి ప్రశాంతంగా కొనసాగిందని కలెక్టర్ ఎక్సైజ్ అధికారులు,సిబ్బందిని ఈ సందర్భం గా కలెక్టర్ అభినందించారు..

# కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్లే దేశానికి సంస్కరణలు వచ్చాయి: కంచర్ల జమలయ్య

భద్రాద్రి కొత్తగూడెం,క్రైమ్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27 ( తెలంగాణ పత్రిక):



భూమికోసం, ఉక్తికోసం నిజాములను గద్దె దించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పేర్కొన్నారు. సోమ వారం 57వ డివిజన్లోని హనుమాన్ టెంపుల్ ఎదుట కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జమలయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో సీపీఐ నాయకత్వంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మూడున్నర వేల గ్రామాలు విముక్తి పొందాయని తెలిపారు. భూసంస్కరణల చట్టం సాధనతో పాటు బ్యాంకుల జాతీయాకరణ, కార్మిక చట్టాల రూపకల్పన వంటి అనేక సంస్కరణలు కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారానే సాధ్యమ య్యాయని గుర్తుచేశారు. 1952, 1957లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి టి. బి. విటల్ రావు పార్లమెంటు సభ్యులుగా గెలిచారని, 1981 సమితి ఎన్నికల్లో సీపీఐ 13లో 8 సమితులను గెలుచుకున్న చరిత్ర తనదే అని చెప్పారు. గిరిజనుల కు పోడు భూములు దక్కే వరకు పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, ఇటీవల పార్టీ ప్రతినిధి బృందం దుమ్ముగూడెం నుండి గోదావరి నీటిని పాలేరు జలాశయానికి అనుసంధానించే ప్రాజెక్టు కోసం నిరంతర పోరాటం జరిపిందని తెలిపారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసీ, బ్యాంకులు, టెలికం, గనులు, రక్షణ రంగ పరిశ్రమలు ు ప్రైవేటీకరణకు గురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా దేశ సంపదను ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని విమర్శించారు.డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న ఐదు లక్షల మందితో కూడిన బహిరంగ సభను విజయవంతం చేయాలని, అందరూ విరాళాలు అందించి సభలో పాల్గొని సీపీఐ బలాన్ని చాటాలని జమలయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఎం.డి. యూసుఫ్, సహారా బేగం, బత్తుల సురేష్, పోలోజు సత్యనారాయణ చారి, చల్లా భాస్కర్, కత్తెర రవీందర్, దాసరి కుమార్, బండి రాములు, అబ్దుల్ రహిమాన్, రామస్వామి, ధర్మయ్య, శివ మౌలానాతో పాటు అనేక మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు వెన్నెల సృజన్

**- రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు**

కామారెడ్డి ,అక్టోబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సృజన్ వెన్నెల దంపతులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులను నిర్వహిస్తున్న వెన్నెల ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడమే కాకుండా దంపతులిద్దరూ రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు రావాలని, సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు,రక్తదానం చేసిన దంపతులకు ప్రశంస పత్రాలను అభినందన జ్ఞాపికను అందజేసి అభినందించడం జరిగిందని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాతం సిద్ధరాములు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వెంకటేష్,జీవన్ లు పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కార్తీక మాస పుణ్యాలు ప్రజలందరికీ కలగాలి

-అయ్యప్ప స్వాముల దీక్షలు విజయవంతం కావాలి
-మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం కుసుమ దంపతుల ప్రత్యేక పూజలు

కోదాడ : అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక):



కార్తీక మాస పుణ్యాలు ప్రజలందరికీ కలగాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ శివాలయంలో ఆయన కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆధ్యాత్మికతకు మారుపేరు కార్తీక మాసం. కార్తీక మాసంలో పూజలు పుణ్యస్నానాలు ఉపవాసాలు ఆచరిస్తే మానసిక ప్రశాంతతతో పాటు ఆయురారోగ్యాలు కలుగుతాయని పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం సమాజ సంక్షేమానికే పూర్వీకుల ఆచారాలు ఉన్నాయని పేర్కొన్నారు అయ్యప్ప స్వాముల దీక్షలు విజయవంతం కావాలన్నారు అనంతరం అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు వెన్నెల సృజన్

-రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు

కామారెడ్డి ,అక్టోబర్ 27,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సృజన్ వెన్నెల దంపతులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులను నిర్వహిస్తున్న వెన్నెల ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడమే కాకుండా దంపతులిద్దరూ రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు రావాలని, సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు,రక్తదానం చేసిన దంపతులకు ప్రశంస పత్రాలను అభినందన జ్ఞాపికను అందజేసి అభినందించడం జరిగిందని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతం సిద్ధరాములు,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వెంకటేష్,జీవన్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)చంద్రశేఖర్
-ప్రజావాణిలో 59 దరఖాస్తులు.

సంగారెడ్డి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కి 59 దరఖాస్తులు అందాయి . జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు లంకల దీపక్ రెడ్డి

- భారీ మెజార్టీతో గెలిపించాలి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 27.





జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ లోని ఓయూ కాలనీ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి బూత్ నంబర్ 26 -27 పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా శ్రేయస్సు,అభివృద్ధి మరియు పారదర్శక పాలన కోసం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని మద్దతు ఇవ్వాలని,ఆయన విజయం ద్వారానే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తప్పా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ మాత్రమే ప్రజలతో మమేకమై వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించింది. అదే మార్గంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే, ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి కీ ఓటు వేసి ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్,వసంత కుమార్ యాదవ్,స్వామి గౌడ్, నరసింహారావు,అనిల్ గౌడ్,నందు,వరలక్ష్మి ధీరజ్, నరేందర్ ముదిరాజ్,తిరుపతి, నరసింహ రాజు,సురేష్, దుర్గారామ్, రాఘవేంద్ర, గోపాల్ భారతి భాయ్,స్థానిక బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిపించండి

-బీసీ నాయకుడిని గెలిపించాలని పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 27.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సినీ నిర్మాత మరియు పేదల పాలిటి పెన్నిధి అయిన చిన్న శ్రీశైలం కుమారుడు నిఖార్సయిన నాయకుడు నిజాయతి గల నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షాన నడిచే రథసారథి శ్రీ నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా భేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సినీ కార్మికులకు అండగా నిలిచిన నేత, కష్టమని వచ్చిన వారికి నేనున్నాను అని నీడనిచ్చే నాయకుడు, సమస్య అని వస్తే నేనున్నా అని తోడు వచ్చే సేవకుడు మొత్తానికి ప్రజల పాలిట ఒక కల్మశం లేని కపటం లేని నాయకుడు మన యువ నేత శ్రీ నవీన్ యాదవ్ . జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల నాయకులతో చర్చిస్తూ భావితరాలు బాగుండాలనే ఉద్దేశంతో ప్రజల కష్టసుఖాలను పంచుకునే నాయకుడు మనకు ఉన్నాడు అని కుల సంఘాల నాయకులు అందరూ కలిసి ప్రజలను అప్రమత్తం చేసి సరైన నాయకుడు మన శ్రీ నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో ఎన్నుకోవాలని కోరారు కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్, మధుకర్ యాదవ్, మాజీ సర్పంచ్ దాస్ యాదవ్, సుధాకర్ యాదవ్, యాదగిరి యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, పద్మశాలి సంఘం మధు, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, రజక సంఘం కిషోర్, మరియు వివిధ బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపినారు.

# నేడు రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ఏవో భాస్కర్

ఓదెల అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)



నేడు ఓదెల మండలంలోని గుండ్లపల్లి ఓదెల పోత్కపల్లి రైతు వేదికల్లో హైదరాబాద్ నుండి వ్యవసాయ డైరెక్టర్ గోపి ఐఏఎస్ దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా పత్తి, మొక్కజొన్న కొనుగోళ్ల పై సలహాలు సూచనలు కార్యక్రమం రైతు వేదికలో ప్రసారం చేయడం జరుగుతుంది అని అన్నారు రైతులంతా ఈ రైతు వేదికలో చేరుకొని కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఏవో భాస్కర్ తెలియజేశారు వానకాలం పండించిన ప్రత్తి మొక్కజొన్న పంటలు మద్దతు ధర కి కొనుగోళ్ల పై రైతులకు సలహాలు సూచనలు చేయడం జరుగుతుందని రైతులంతా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి భాస్కర్ తెలియజేశారు.

## డిజిటల్‌అరెస్టులపై రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

దేశంలో రోజురోజుకు పెరిగి పోతున్న డిజిటల్ అరెస్ట్ స్కామ్లపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. వీటిపై నమోదైన ఎఫ్ఐఆర్ లను సమర్పించాలని అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. డిజిటల్ అరెస్టుల కేసుల దర్యాప్తు కోసం వనరులు,సైబర్ నిపుణుల అవసరం వంటి అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అన్ని రాష్ట్రాలలో డిజిటల్ అరెస్టులపై నమోదైన ఎఫ్ఐఆర్ ల వివరాలు ఇవ్వాలని రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసుల విచారణ బాధ్యతను సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించి తగిన ఆదేశాలు ఇస్తామని వెల్లడించింది. ఇందుకోసం సైబర్ క్రైమ్ నిపుణులు, వసతులు కావాలంటే చెప్పాలని సిబిఐకి సూచించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది...

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి శేషయ్య 70 సంవత్సరాలు అనే వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు సోమవారం వృద్ధాప్య పెన్షన్ డబ్బుల కోసం ఇంటి నుండి బయలుదేరి పిండిప్రోలు ఐఓబి బ్యాంకు వెళ్లి పెన్షన్ తీసుకున్న శేషయ్య ఇంటికి వెళ్లేందుకు హైవే రోడ్డు దాటుతుండగా వరంగల్ వైపు నుండి ఖమ్మం వైపు వెళ్తున్న కార్ డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా కారు కారు నడుపుతూ వచ్చి గుద్దటంతో ఈ ప్రమాదంలో శేషయ్య తలకు బలమైన గాయాలు కాగా వెంటనే వైద్య చికిత్స కొరకు అదే కారులో తిరుమలాయపాలెం సిహెచ్ సి ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు పరీక్షించటంతో శేషయ్య మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు మృతుడికి ఇద్దరు కుమారులు శంకర్ రమేష్ కుమార్తె భార్య సావిత్రి కలరు చిన్న కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకురాలు కట్టోజు గోవిందమ్మ మృతి

-నివాళులర్పించిన పలువురు నేతలు



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకురాలు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు క ట్టోజు గోవిందమ్మ 68 సంవత్సరాలు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో గురై మృతి చెందింది మృతి వార్త తెలుసుకున్న గ్రామంలోని వివిధరాజకీయ పార్టీలు చెందిన గ్రామ ప్రజలు గోవిందమ్మ భౌతికయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు మృతురాలకు కుమార్తె కాగా కుమారుడు రామ్మూర్తి ఆర్టీసీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ సిపిఎం నాయకులు రామనబోయిన రవి పప్పుల ఉపేందర్ బిఆర్ఎస్ నాయకులు పరికపల్లి చంద్రశేఖర్ నాతి సత్యనారాయణ చామకూరి చిట్టి టిఆర్ఎస్ యూత్ నాయకులు చామకూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి చిక్కిన జీపీవో

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)-



అయ్యప్ప మాల ధరించి మరి లంచం తీసుకున్న జిపిఓ కొత్తగూడెం :ఏసీబి డిఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యం లో ములకలపల్లి లో గ్రామ పరిపాలనధికారి రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత. గ్రామ పరిపాలనాదికారి బానోత్ శ్రీనివాస్ నాయక్ పూసుగూడెం వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ కు సంబంబదించి 60 వేలు లంచం డిమాండ్. 40 వేలు తీసుకున్నాడు. మిగతా బాలన్స్ 20 వేలు లంచం తీసుకుంటు ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్గా దొరికాడు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభించారు. చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దింపుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయగానే 24గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఎ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, సీఈఓ రవీందర్, ఏఓ ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.ం

## డ్రగ్స్ కు దూరంగా ఉండండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపండి అమరేందర్



ఓదెల అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)

ఓదెల మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాషా ముక్త్ భారత్ యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ చకినాల అమరేందర్ మాట్లాడుతూ మత్తు డ్రగ్స్ పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను చీకటిమయం చేసుకోవద్దని , మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను కోలిపోవడం జరుగుతుందని యువత భవిష్యత్తులో శోభాయమానంగా ఉండేందుకు ప్రయత్నించాలని వివరించారు. డ్రగ్స్కు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి కౌన్సిలర్ ఫైండ్ల శంకర్ విద్యార్థులచే యాంటీ డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించారు సమాజంలో మత్తు రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫీజు గడువును పెంచాలి

-పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్



లక్షెట్టిపేట్, అక్టోబర్ 27, తెలంగాణ పత్రిక:

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువును పెంచాలని పీ డీ ఎస్ యూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువు సోమవారంతో ముగించడంతో మిగతా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. బడుగు, బలహీన, వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని, కాబట్టి తక్షణమే డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీల గడువును పొడిగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్తీక్,అజయ్, ఆంజనేయులు, విజయ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం: నగరంలోని సువర్ణ యంత్ర సహిత శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, నూతన శివాలయ నిర్మాణ కమిటీ బాధ్యులతో కలిసి.. ప్రాంగణంలో కలియ తిరిగి నిర్మాణ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

-అడిషనల్ ఎస్పీ మహేందర్,

రేగోడు తెలంగాణ పత్రిక అక్టోబర్27 )





పోలీస్ అమరవీరులు త్యాగాలు మరువలేనివని అడిషనల్ ఎస్పీ మహేందర్ అన్నారు . అమరవీరుల సంస్కరణ దినోత్సవం లో భాగంగా సోమవారం పోలీస్ స్టేషన్ లో మండలంలోని పోచారం గ్రామానికి చెందిన అమరుడైన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాములు చిత్రపటానికి పూల మాలలు నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీస్ ల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన అన్నారు. విధి నిర్వహణలో అమరుడైన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాములు గారి సతీమణి సుందరమ్మకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్, అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, రేగోడు ఎస్సై పోచయ్య, శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గ0 ఎస్సై శంకర్, రేగోడు ఎఎస్సై లు, పెంటప్ప, శంకర్ పోలీస్ సిబ్బంది మండల నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, మాజీ సర్పంచ్ మన్నె విజయభాస్కర్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, తదితరు లు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో 'మెగా రక్తదాన శిబిరం'









- లోకేశ్వరం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదానానికి తరలివెళ్లిన మండల యువకులు

లోకేశ్వరం అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల పిలుపు మేరకు లోకేశ్వరం ఎస్సై గుమ్ముల అశోక్ ఆధ్వర్యంలో రక్త దాతల ప్రయాణ సౌకర్యార్థం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి బస్సును ఏర్పాటు చేశారు. ఈ బస్సులో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని సుమారు 50 మంది యువకులు బయల్దేరి వెళ్లి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని తమ అమూల్యమైన రక్తాన్ని ఉచితంగా దానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల నుంచి తరలివచ్చిన సుమారు 500 మంది యువకులతో పాటు పోలీసు అధికారులు కూడా రక్తదానం చేసి యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి యువకుల నుంచి పెద్ద మొత్తంలో స్పందన రావడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యవంతుడైన వ్యక్తి తన ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచుకోవడమే కాకుండా పరోక్షంగా ఇంకొకరి ప్రాణాన్ని నిలబెట్టినవారు అవుతారని పేర్కొన్నారు. రక్తదానం చేయడం వల్ల కలిగే లాభాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో తరచూ పాల్గొంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రంతో పాటు ఫ్రూట్జ్యూస్,యాపిల్స్, అరటిపండ్లు అందజేశారు. కార్యక్రమంలో భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఎస్పి రాజేష్ మీనా, భైంసా రూరల్ సీఐ గోపీనాథ్, ముధోల్ సిఐ మల్లేష్, ముధోల్,లోకేశ్వరం ఎస్సై లు బిట్ల పెర్సిస్, గుమ్ముల అశోక్ లతో పాటు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం సంఘటితంగా పోరాడాలి

-చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

-చదువుతోనే అభివృద్ధి సాధ్యం

-సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

-జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)



మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని,భవిష్యత్ తరాలకు డ్రగ్స్ మహమ్మారి నుండి విముక్తి కలిగించాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు డ్రగ్స్ మూలంగా సమాజంలో కోల్పోతున్న జీవితాలకు అద్దం పట్టేవిదంగా వేసిన రంగవళ్ళులు చూపరులను అలరించాయి.ఈ సందర్భంగా ముఖ్య అధితిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డి.ఎల్.ఎస్.ఏ) స్వప్నారాణి మాట్లాడుతూ, చట్టాలపై ప్రతి ఒక్కరు ఆవగాహన చేసుకోవాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, వారిపై వారు చేసే పనులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి చెడు వ్యసనాలకు లోను కాకుండా చూడాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ గుడ్ టచ్,బ్యాడ్ టచ్లపై సూచనలు చేశారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ మాట్లాడుతూ,ఇప్పుడు సెల్ యుగం నడుస్తుందని ఇంటర్నెట్ తో లాభనష్టాలు,ఫోన్లతో కలిగే మానసిక ఒత్తిడిలతో కలిగే నష్టాలను వివరించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి భావితరాలకు మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. అనంతరం డ్రగ్స్ మహమ్మారి నష్టాలపై వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలోజనరల్ స్పెషలిస్ట్ సుచరిత మెప్మా ఇన్చార్జి టి.ఎం.సి.స్వప్నతో పాటు మెప్మా మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# బీ.సీ.ల రాజ్యాధికారం రిజర్వేషన్లే లక్ష్యము

-పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష

-దాసరి ఉషకు బీసీ కుల సంఘాల మద్దతు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం,రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆవిర్భవించింది.రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ప్రముఖ బీసీ నాయకురాలు దాసరి ఉష జిల్లా చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు.జిల్లాలోని బీసీ కుల సంఘాలు,మైనారిటీ సంఘాల మద్దతుతో సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఈ జేఏసీ,బీసీలకు చట్టబద్ధంగా 42% శాతం రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బలంగా డిమాండ్ చేసింది.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ అసెంబ్లీలో చేసిన 42% శాతం రిజర్వేషన్ల తీర్మానం 50%శాతం పరిమితి కారణంగా హైకోర్టులో స్టేకు గురైందని తెలిపారు.రిజర్వేషన్లు రాజకీయ పార్టీలు ఇచ్చే భిక్ష కావని,బీసీల జనాభా,ఓట్ల బలం ఆధారంగా చట్టంలో మార్పు చేసి, రాజ్యాంగబద్ధంగానే తమ వాటాను కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.గతంలో బంద్కు లభించిన మద్దతును ప్రస్తావిస్తూ,భవిష్యత్తులో ఈ ఉద్యమానికి ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు,అగ్రవర్ణాల్లోని పేదల మద్దతు కూడా కావాలని కోరారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో లక్ష్యం నెరవేరేవరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.త్వరలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తామని,ఈ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయిలోనూ తీసుకెళ్తామని దాసరి ఉష ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మున్నూరు,కాపు,గౌడ,యాదవ, కుర్మ,వడ్డర,పూసాల,గాండ్ల తిలకల సంఘం,పెరక,గంగిరెద్దుల వంటి పలు బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని ఉషకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

# గంభీరావుపేటలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

-విద్యార్థులతో పోలీస్ సిబ్బంది సైకిల్ ర్యాలీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సోమవారం రోజున పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆక్స్ఫర్డ్ హై స్కూల్ విద్యార్థులతో కలసి సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో కొనసాగింది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు








- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ

పెద్దపల్లి , ప్రతినిధి అక్టోబర్ 27 ( తెలంగాణ పత్రిక )

లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు. సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధన సమయాన్ని హరించే శిక్షణలు తగ్గించాలి

-అసంబద్ధ విధానాల వల్ల ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారు

నంగునూరు, అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక):



ఉపాధ్యాయులకు బోధనా సమయాన్ని హరించే విధంగా వివిధ విభాగాలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయం లేకుండా అసంబద్ధంగా ఇస్తున్న శిక్షణలను నియంత్రించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంస్థ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర్ శర్మ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి తో పాటు పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుల్గం దామోదర్ రెడ్డి సుంకరి బిక్షం గౌడ్ లను కలిసి ఉపాధ్యాయుల వివిధ సమస్యల పై ప్రాతినిథ్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ అసంబద్ధ విధానాలతో కూడిన శిక్షణల వల్ల ఉపాధ్యాయులు బోధనకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్యా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర శర్మ వివిధ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని చెప్పారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ 57 మెమో ప్రకారం తక్షణం పాత పెన్షన్ ఇప్పించాలన్నారు. స్కూల్ ఫెసిలిటీ గ్రాంట్ గత సంవత్సరానికి సంబంధించి సిద్దిపేట జిల్లాలో నాలుగు నెలల బకాయిలను ఇప్పించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్, జీపీఎఫ్, సరెండర్ బిల్లులను తక్షణమే ఇప్పించాలని విన్నవించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట ధరలను పెంచి నెల నెలా క్రమం తప్పకుండా బిల్లులు, వేతనాలు చెల్లించాలని కోరారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

-చంద్రశేఖర్ ,అదనపు కలెక్టర్

-అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు ఉపయోగపడే నైపుణ్యం సిపిఆర్.

సంగారెడ్డి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి




గుండె పోటు లేదా శ్వాస తీసుకోవడంలో సమస్య వచ్చిన వ్యక్తికి వెంటనే సిపిఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు ఈ జీవరక్షణ నైపుణ్యాన్ని నేర్చుకోవాలి అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సి పి ఆర్ (Cardio Pulmonary Resuscitation - CPR) పై జిల్లా స్థాయి అధికారులకు , సిబ్బంది కి అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు తో సంభవించే మరణాలను సిపిఆర్ తో నిలుపుదల చేయవచ్చు అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సిపిఆర్ ప్రాముఖ్యతను , అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే నైపుణ్యం ప్రతి ఉద్యోగికి అవసరమని అభిప్రాయపడ్డారు. సిపిఆర్ పద్ధతులను ప్రదర్శిస్తూ, గుండె మసాజ్ , కృత్రిమ శ్వాస పద్ధతులపై వైద్యాధికారులు డా. శశికిరణ్, డా. దీప్తి, డా. జైపాల్ రెడ్డి ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మాజ, జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డా. నాగనిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కాలనీ రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి

-బిక్షపతి యాదవ్ డిమాండ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్:






నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని జర్నలిస్టుల కాలనీ రోడ్లు దయనీయస్థితిలో ఉన్నాయని, సాయిబాబా గుడి సమీపంలోని డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని నిజాంపేట్ బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం పలు కాలనీలలో పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా మల్లికార్జున స్వామి ఆలయం ముందు నుండి జర్నలిస్టుల కాలనీ వరకు ఉన్న రహదారులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ "జర్నలిస్టుల కాలనీ రోడ్లు గత కొన్నేళ్లుగా పూర్తిగా దెబ్బతిన్నాయని , సాయిబాబా గుడి దగ్గర డ్రైనేజీ నీరు పొంగి రహదారుల మీదుగా ప్రవహిస్తోందన్నారు. ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్ కాలనీ, సాయినగర్, జర్నలిస్టుల కాలనీతో పాటు తెలుగు విశ్వవిద్యాలయ విద్యార్థులు కూడా ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నారన్నారు. ఇలాగే కొనసాగితే వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది" అని ఆయన హెచ్చరించారు.

# దళారులకు ధాన్యం అమ్మి రైతులు నష్ట పోవద్దు

-మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 27)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు బోయినిపల్లి మండలంలోని దుండ్రపల్లి,అనంతపల్లి,స్థంభంపల్లి మల్కాపూర్, రత్నంపేట, దేశాయిపల్లి, గ్రామాలలో ఐకెపి ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ కాలే నారాయణ రెడ్డి, ఎంపీడీఓ భీమా జయశీల, ఏ.ఓ ప్రణిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,డైరెక్టర్లు ఎం.డి బాబు, మెరుపుల మహేష్, కళ్లేపెల్లి సతీష్, మాజీ ఎంపీటీసీ లు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, అక్కనేపెల్లి ఉపేందర్, పురుషోత్తం రెడ్డి మాజీ సర్పంచ్ లు కోరేపు నరేష్, సత్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాయకులు ఏనుగుల కానుకయ్య, సంబ లక్ష్మీరాజాం, జంగం అంజయ్య, సువీన్ యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడగాని వెంకటేష్, ఎండీ నజీర్ తదితరులు పాల్గొన్నారు

# నేడు హుజురాబాద్ కి కేటీఆర్ రాక

- కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి.

- తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్.

హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)



హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన వర్షిత అనే అమ్మాయి వంగర గురుకుల హాస్టల్ లో ఆత్మహత్య చేసుకున్నందున వర్షిత కుటుంబాన్ని పరామర్శించడానికి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారని,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ పరామర్శకు హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేయకుండా విద్యా వ్యవస్థ పై నిమ్మకు నిరతనట్లుగా వ్యవహరిస్తున్నారని, కనీసం ఇప్పటివరకు ఆ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించకపోవడం చాలా బాధాకరమని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను గాలికి వదిలేసి గురుకులాల్లో చదివే అనేకమంది విద్యార్థుల మరణాలకు కారణమవుతున్న ఈ ప్రభుత్వాన్ని ఎండ కట్టే రోజు వస్తుందని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని బండ శ్రీనివాస్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రోగ్రెస్ పరిశీలన

- ఎంపీడీవో కృష్ణయ్య



ఊరుకొండ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో సోమవారం రోజు ఇందిరమ్మ ఇండ్లు ప్రోగ్రెస్ పరిశీలనలో భాగంగా రెడ్యాతాండా,మాదారం గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. సోమవారం రోజు వరకు ఇంకా మార్క్ ఔట్ ఇవ్వని లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా పనులను ప్రారంభించాలని అన్నారు, బేస్మెంట్ పూర్తి కాని వారు త్వరితగతిన కంప్లీట్ చేసుకోవాలని అన్నారు, బేస్మెంట్ డబ్బులు వచ్చిన లబ్ధిదారులు గోడల పనులు రూఫ్ లెవెల్ వరకు పూర్తిచేసుకోవాలని సూచనలు చేయడం జరిగింది.అలాగే ఎల్3 నుండి ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను తిరిగి వెరిఫికేషన్ చేయడం జరిగింది.ఈ సందర్భనలో ఎంపీడీవో కృష్ణయ్యతో పాటు లక్ష్మణ్ ఎంపీఓ, కృష్ణయ్య, సాయిరూప పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎం.పి.డి.ఓ గా పల్లి భాగ్యశ్రీ బాధ్యతలు స్వీకరణ



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:

ఏన్కూర్ మండలానికి నూతన ఎం.పి.డి.ఓగా పల్లి భాగ్యశ్రీ బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్-1లో ప్రతిభతో ఎంపికై, గతంలో వరంగల్ కమిషనరేట్‌లో ఎస్‌హెచ్‌ఓగా సేవలందించిన ఆమె, ప్రభుత్వ శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఏన్కూర్ మండలానికి నియమితులయ్యారు.సోమవారం అధికారికంగా పదవిలో చేరిన భాగ్యశ్రీకి మాజీ ఎం.పి.డి.ఓ రంజిత్ కుమార్, ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ, సూపరింటెండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే సందర్భంలో ఏన్కూరు పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన ఎం.పి.డి.ఓ భాగ్యశ్రీకి ఘన ఆహ్వానం పలికింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు రవికుమార్, జనరల్ సెక్రటరీ కోటేశ్వరరావు, అలాగే పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.తరువాత అధికారులతో సమావేశం నిర్వహించిన భాగ్యశ్రీ, గ్రామీణ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, సేవాభావంతో మండల ప్రగతికి కృషి చేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్లూరు అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలో ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు దళారులపై ఆధారపడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ సీరియల్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

తెలంగాణ పత్రిక



## ఉప ఎన్నికల ప్రచారంలో డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో వెంగళరావు నగర్ కాలనీలో డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రధాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డోర్ టు డోర్ వెళ్లి ప్రజలతో మమేకమై ప్రత్యేకంగా మాట్లాడి ప్రభుత్వ పథకాలను వివరించి కాంగ్రెస్ అభ్యర్థి కి ఓటు వేయాలని అభ్యర్థించారు, ప్రజల ఆశయాలు నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీ దే అభివృద్ధి, సంక్షేమం అందించే చేతి గుర్తుకు మీ విలువైన ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి యూత్ నియోజకవర్గ ఎంఎస్ యువ అధ్యక్షులు సందీప్, సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానా ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి ప్రభుత్వ దవాఖానా ను అభివృద్ధి ప్రదాత,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆకస్మిక తనిఖీ చేశారు, వైద్యుల హాజరు రిజిస్టర్ పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. హాస్పిటల్ ని పరిశీలించి శుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నకేశవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక



నాగోల్ మెట్రో రైల్వే స్టేషన్ కింద 65 -70 సంవత్సరాల వయసులో ఉన్న ఒక మగ మనిషి పడి ఉండగా పెట్రోలింగ్ చేస్తున్న ఉప్పల్ పోలీసులు గమనించి 108 అంబులెన్స్ ను పిలిపించి పరిశీలించగా అప్పటికే అతడు మృతి చెంది ఉన్నాడని తెలపగా అతని గురించి చుట్టూ పక్కల విచారించిన ఎటువంటి సంచారం లేదు. అతని యొక్క వయసు 65-70, మాసిన గడ్డం, గుండ్రటి నల్లటి మొహం, మాసిన బట్టలు, ఇతడు అనారోగ్య సమస్యల వలన మరణించి ఉన్నాడని, తదుపరి చర్య ల కోసం కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## లింగన్నపేటలో టీబీముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ 60 మంది టీబీ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేశారు టిబి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొనుట కొరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ రజిత పిలుపు మేరకు పీపుల్స్ హాస్పిటల్ ముస్తాబాద్ డాక్టర్ చింతోజి శంకర్ 60 మంది క్షయ వ్యాధి గ్రస్తులను న్యూట్రీషన్ ఫుడ్ కొరకు 6 నెలలు పాటు దత్తత తీసుకున్నారు. ఇందులో ప్రతి నెల 600/- విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు డాక్టర్ అభినయ్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినయ్ సిహెచ్ఓ రమేష్, టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ఎస్ టిఎస్ టీబి నోడల్ సీతమహాలక్ష్మి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జై హనుమాన్ సేవా ట్రస్ట్ కోటి భగవద్గీత యజ్ఞం

-ప్రతి హిందువు కి భగవద్గీత రామాయణం, హనుమాన్ చాలీసా, మహాభారత గ్రంధాలు

కల్లూరు అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటి భగవద్గీత మహా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించాలని ట్రస్ట్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది, ప్రతి హిందువుకు భగవద్గీత రామాయణం, హనుమాన్ చాలీసా, మహాభారత 18 పర్వాలు పూర్తిగా ఉచితంగా అందించాలని బెంగళూరు ఉడిపి ఇస్కాన్ టెంపుల్ కమిటీ సభ్యులతో సంప్రదింపులు జరిపి లక్ష భగవద్గీత బుక్స్ ఆర్డర్ చేసినట్లు తెలిపారు, జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 7095999915 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చిన వాట్సాప్ లేదా వెబ్సైట్ ద్వారా తమ అడ్రస్ తెలియజేసిన వారికి భారతదేశంలో అన్ని భాషలలో ఏ రాష్ట్రం నుంచి అయినా



మహా గ్రంధాలు కావాలని కోరితే తమ ట్రస్ట్ కొరియర్ ద్వారా ఏ రాష్ట్రానికైనా భగవద్గీత పంపించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, వచ్చే నెల నుంచి కోటి భగవద్గీత మహా యజ్ఞం కార్యక్రమం హైదరాబాద్ ఇస్కాన్ టెంపుల్ నందు నిర్వహిస్తున్నట్లు జై హనుమాన్ సేవా ట్రస్ట్ కమిటీ మరియు ట్రస్ట్ చైర్మన్ చెవుల నరేష్ ఒక ప్రకటన విడుదల చేశారు,దేశవ్యాప్తంగా ప్రతి హిందువుకు భగవద్గీత మహా యజ్ఞం కార్యక్రమం ద్వారా కోటి మంది హిందువులకు మహా గ్రంధాలు అందించాలని కోటి భవద్గీత మహా యజ్ఞాన్ని విజయవంతం చేయాలని భారత దేశ మరియు ప్రపంచ దేశాలలో ఉన్న హిందూ బంధువులను కోరుకున్నట్లు తెలియజేశారు.

## రాష్టస్థాయి నృత్య పోటీలలో ప్రసంగి డాన్స్ స్టూడియో ఘన విజయం

హుజురాబాద్ అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)

లియాప్రసంగి టీమ్ ద్వితీయ బహుమతి, ప్రసంగి - స్నికిత ప్రథమ బహుమతి, స్నికితకు సోలో విభాగంలో ద్వితీయ బహుమతి,నాట్య ప్రసంగికి ప్రత్యేక ప్రదర్శన కరీంనగర్ సన్‌షైన్ కల్చరల్ అకాడమీ 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి పలు విభాగాలలో విజయాలను సాధించారు. ప్రసంగి మరియు స్నికిత కలిసి ప్రదర్శించిన సీనియర్ డ్యూయెట్ నృత్యం ప్రథమ బహుమతి ను సాధించారు. అదే విధంగా, స్నికిత పాల్గొన్న జూనియర్ సోలో డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి తో పాటు నగదు బహుమతులను కూడా అందుకుంది. లియాప్రసంగి, ప్రకృతి, రసగ్న, సుధీక్ష, లాస్య లతో కూడిన లియాప్రసంగి టీమ్ అద్భుతమైన ప్రదర్శనతో జూనియర్ గ్రూప్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి ను గెలుచుకుంది. ఇక నాట్య ప్రసంగి సబ్ జూనియర్ సోలో విభాగంలో ప్రత్యేక నృత్య






ప్రదర్శన కు ఎంపికై అందరి ప్రశంసలు అందుకుంది. ఈ పోటీలు 2025 అక్టోబర్ 25న కరీంనగర్ కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక బృందాలు, కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అకాడమీ డైరెక్టర్ గజ్జెల ధర్మేందర్ విజేతలను అభినందిస్తూ,యువ కళాకారులు సాంస్కృతిక రంగంలో ప్రతిభను మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. అదనంగా, న్యూ మిల్లేనియం స్కూల్, జమ్మికుంట చైర్మన్ మునిపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్‌లు వరుణ్ రెడ్డి లియాప్రసంగి, నాట్య ప్రసంగి బృందాలకు ఈ విజయంపై హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వారు విద్యార్థుల కృషి, ప్రతిభ, మరియు సాంస్కృతిక చైతన్యాన్ని ప్రశంసిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇక ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ మేనేజర్ ప్రొప్రైటర్ శ్రీలత డాన్స్ మాస్టర్లు ప్రసంగి మరియు కే. రాజేష్ అన్ని విద్యార్థులను ఈ అద్భుత విజయాలపై అభినందించారు. వారు విద్యార్థుల కష్టపడి సాధించిన ఫలితాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రొప్రైటర్ ఏన్.శ్రీలత మాట్లాడుతూ,మన జమ్మికుంట ప్రాంతం నుండి రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో పాల్గొని విజయం సాధించడం ఎంతో గర్వకారణం. ఇటువంటి పోటీలు మన పట్టణానికి గౌరవాన్ని తెస్తాయి అని తెలిపారు.

## వాహన ప్రమాదం వలన మృతి చెందిన బోధన్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు రాజం నాగమణి

-బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించిన మున్సిపల్ కార్మికులు.

-మృతి చెందిన అవుట్ సోర్సింగ్ మున్సిపల్ కార్మికురాలికి 50 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి,

-ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకోవాలి కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల డిమాండ్.

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 27

బోధన్ పట్టణంలోని సోమవారం నాడు అంబేద్కర్ చౌరస్తా వద్ద గల గాంధీ పార్క్ ఎదురుగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికు ర్యాలీగా విధులు నిర్వహిస్తున్న రాజం నాగమణి కి సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్ అతివేగంగా వచ్చి గుద్దుకొని సుమారు 50 ఫీట్ల దూరం ఈడ్చుకుంటూ వెళ్లింది ఆమె ఎడమ కాలు నుజ్జునుజ్జు అయింది ఇంకా శరీరంలో అనేక గాయాలయ్యాయి. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ఆసుపత్రిలో డాక్టర్లు లేరని నిజామాబాద్ కు రిఫర్ చేశారు. అక్కడ కూడా వెళ్లిన తర్వాత రెండు గంటలు తర్వాత వైద్యము చేయడం ప్రారంభించారు అయినప్పటికీ ఆమె మృతి చెందారు.ఆ వార్త విన్న కార్మికులు టి యు సి ఐ, ఐఎఫ్టియు, ఆమ్ ఆద్మీ పార్టీ, మాజీ వైస్ చైర్మన్ ఖాదర్ తదితరుల ఆధ్వర్యంలో మృతి చెందిన కార్మికురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ మున్సిపల్ కార్యాలయం ముందు అట్లాగే సబ్ కలెక్టర్



కార్యాలయం ముందు బయటాయించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకున్నారు. మృతి చెందిన కార్మికురాలికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలంటూ పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తూ ఆందోళన చేయడం జరిగింది. సబ్ కలెక్టర్ వికాస్ మహాతో గారికి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, ఐ ఎఫ్ టి యు నాయకులు డి.పోశెట్టి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు జువేద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖదీర్ తదితరులు మాట్లాడుతూ బస్సు యాక్సిడెంట్ లో చనిపోయిన రాజం నాగమణికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇయ్యాలని, యాక్సిడెంట్ చేసిన బస్సు డ్రైవర్ నుండి ఆర్టీసీ డిపార్ట్మెంట్ నుండి నష్టపరిహారం ఇప్పించాలని, ప్రభుత్వపరంగా ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకోవాలని, కుటుంబంలో



ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మున్సిపల్ వారు ఉదయము పనులు చేయించేటప్పుడు కార్మికులకు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్మికులకు అందరికీ డ్రెస్సులు ఇవ్వాలని, కార్మికులను వేధింపులకు గురి చేయొద్దని, మహిళల చేత పురుషులు చేసే పనులను చేయిస్తూ ఇబ్బందులకు గురి చేయొద్దని డిమాండ్ చేశారు. దీనితో చర్చలు జరిపిన సబ్ కలెక్టర్ వికాస్ మహా తో డిమాండ్లన్నింటిని కలెక్టర్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మృతి చెందిన రాజ నాగమణి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి పర్వయ్య, బి.గంగామణి, బి. గంగారాం, యు. శివ, లాలయ్య, భూమయ్య, పోశెట్టి, లావణ్య, మరుబాయి, అబ్బయ్య, అశోక్, కృష్ణ, జగదీష్, బి.రాజు, జె. రమేష్, ఎం. గంగాధర్, జి. రాజు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

-మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ ఎన్నిక

వెంకటాపురం తెలంగాణ పత్రిక అక్టోబర్ 27

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతన మండల కమిటీ ఎన్నిక ఈ సమావేశానికి మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ సభ అధ్యక్షత నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతాల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమాల విధానాన్ని అన్న లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే విధంగా నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మరియు ఎంఎస్పి మండల అధ్యక్షులు కార్యవర్గం ఎమ్మార్పీఎస్ ఆశయా సాధన కోసం పనిచేయాలని మాట్లాడారు నవంబర్ ఒకటో తారీకు రోజున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని యావత్ భారత దేశ దళితుల మీద జరిగినట్టుగా భావించి హైదరాబాదులో జరగబోయే మహాసభకు నూతన కమిటీ మరియు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో ఎమ్మెస్ రాష్ట్ర నాయకులు గుగ్గిల నరేందర్ మాదిగ ఎంఎస్పి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా నాయకులు వ్యాసం మహేష్ మాదిగ జిల్లా నాయకులు కోకిల మల్లికార్జున మాదిగ చెన్నం శివ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు ఎమ్మార్పీఎస్ నూతన వెంకటాపురం మండల



కమిటీ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ మండల అధికార ప్రతినిధి చెన్నం రమేష్ మాదిగ మండల కార్యదర్శి చెన్నం గౌతం మాదిగ MSP నూతన మండల కమిటీ మండల అధ్యక్షులుగా వేల్పుల వెంకటేష్ మాదిగ మండల అధికార ప్రతినిధిగా కడారి సత్యం మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# కనపర్తి లో గాలి కుంటు వ్యాధి నివారణ టీకా శిబిరానికి విశేష స్పందన

**-వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్..**

**వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 27( తెలంగాణ పత్రిక):**

వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో సోమవారం వీణవంక పశువైద్యశాల ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటుచేయగా, పశుపోషకుల నుండి విశేష స్పందన ఏర్పడింది.గ్రామంలో పశు వులన్నింటికీ గాలి కుంటు వ్యాధికి నివారణ టీకాలను వేయడం జరిగింది.వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. పశువుల్లో సాధారణంగా



ఇచ్చే వ్యాధిలో గాలి కుంటు వ్యాధి ఒకటి అని, తెలంగాణ ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం 15 అక్టోబర్ నుండి 15 నవంబర్ వరకు ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తుందని, రైతు సోదరులు పశు వులలో సంరక్షణ చర్యలు చేపట్టాలని, గేదెలు, ఆవులకు గాలి కుంటు వ్యాధి టీకాలను తప్పనిసారిగా ఇప్పిచాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్,సిబ్బంది భాగ్య,స్వప్న, గోపాలమిత్రలు బాబురావు, సురేష్, శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**కోరుట్ల మండలం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 27**

తనిఖీ సందర్భంగా ఎస్పీ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలి.ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టింది.ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలి అని సూచించారు. అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను



సమీక్షించారు.కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు. రిసెప్షన్ ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశు భ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశు భ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల, మెట్ పల్లి సి.ఐ సురేష్, అనిల్ కుమార్, ఎస్సై లు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధానికి అయినా సిద్ధం

**-బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు**

**నేరేడుచర్ల: బిఅక్టోబర్ 27 తెలంగాణ పత్రిక**

స్థానిక సంస్థల్లోనూ మరియు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుకుంటే యుద్ధానికైనా సిద్ధమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రకటించారు సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బిసి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస గౌడ్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లు అమలు కావాలంటే షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాల్సిందేనని విద్యా ఉద్యోగాల్లో బీసీలకు



న్యాయం జరగాలంటే కచ్చితంగా రిజర్వేషన్ అమలు జరగాలని స్వాతంత్రం వచ్చిన ఈ 78 సంవత్సరాల కాలంలో బీసీలు అన్ని రంగాల్లోనూ వెనుకబాటు తనానికి గురవుతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంలో కూడా బీసీలపై పాలకులకు ఎందుకింత వివక్షత అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం తెలంగాణలో అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకున్నాయని, ముఖ్యంగా బీసీ రాజకీయ రిజర్వేషన్ తో పాటు ఎంఆర్పిఎస్ వర్గీకరణ ఉద్యమాలు తెలంగాణలో వెల్లువెత్తుతున్న ఈ సందర్భంలో ఎస్సీ ఎస్టీ మైనారిటీల సహకారంతో బీసీ రాజకీయ రిజర్వేషన్ ను సమీప భవిష్యత్తులో సాధిస్తామని, ప్రపంచ రాజకీయాలను ఒక్కసారి పరిశీలన చేస్తే ఏ ప్రజా ఉద్యమం కూడా ఇంతవరకు అభాసుపాలు కాలేదని ప్రతి ఉద్యమంలో ప్రజలే గెలిచారని పాలకులే ఓడిపోయారని ఆయన గుర్తు చేశారు రవి అస్తమించని సామ్రాజ్యవాదులను చీకటి చాటుకు తరిమికొట్టిన ఘన చరిత్ర ప్రజలదని అలాంటిది... బీసీల ఆగర్భ శత్రువు అయిన బిజెపిని కాలగర్భంలో కలిపివేయటం పెద్ద లెక్క లోనిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక):-**

ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు.సోమవారం ప్రజాభవన్ లో యాచారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.అందరికీ సమాన న్యాయం చేయడం,నిరుపేదల కుటుంబాలు వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు



పోతున్నదని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యం,సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు.మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవ



లన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ,బీసీ సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్,రంగారెడ్డి జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్బారు మల్లిక,తహసిల్దార్ అయ్యప్ప,ఎంపీడీవో రాధా రాణి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోషల్ వర్కర్ గుండ్లపల్లి మురళి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతుల నిర్వాహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్**

**గుండాల అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక).**

రోడ్ల మరమ్మత్తుల నిర్వహణలో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమయిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ , మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి విమర్శించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు కాంతారావు పిలుపుమేరకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులందరితో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు



మంత్రులు ఉన్నా అభివృద్ధి నోచుకోవడం లేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పోసిన దాఖలాలు లేవని.గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు సైతం సగంలోనే వదిలేశారని అన్నారు. వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడుతాయనీ వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వనిదైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ప్రజలకు,ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు చేయకపోయినా అధికారులైన స్పందించి గుంతల మయమైన రహదారులను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు అజ్జు, పార్టీ సీనియర్ నాయకులు వట్టం రవి, గడ్డం వీరన్న, కుంజ సుధాకర్, ఇర్పా వెంకటయ్య, బొమ్మెర్ల సతీష్, కల్తీ లింగయ్య, జీవన్, కులదీప్, జాడి శ్రీను, కుంజా రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడే మద్యం దుకాణాలకు లక్కీడ్రా

**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



రాష్ట్రవ్యాప్తంగా 2620 మద్యం దుకాణాల ఏర్పాటుకు సోమవారం ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించనున్నారు. 95,137 దరఖాస్తులు రాగా ఆబ్కారీ శాఖ అన్ని ఏర్పాట్లు చేశారు. మొత్తం దరఖాస్తుల్లో మూడొంతులకు పైగా రాజధానితోపాటు నగర పరిసరాల్లోనే నమోదయ్యాయి. పలు జిల్లాలో కొన్ని దుకాణాలకు దరఖాస్తులు తక్కువగా రావడంతో 19 దుకాణాల లక్కీ డ్రాను ఆబ్కారీశాఖ వాయిదా వేసింది. ఈ దుకాణాలకు మరోసారి దరఖాస్తులను ఆహ్వానించి దరఖాస్తులు పెరిగితే డ్రా తీస్తారు.ు

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా.

**-బేగంపేటలోని హెూటల్ ద ప్లాజాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.**

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:**





అధ్యక్షతన, గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రివర్గ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , దామోదర రాజనర్సింహ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితర శాసనసభ్యుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో పంజాగుట్ట కార్పొరేటర్ మరియు కార్పొరేటర్లు బాబా ఫాసియుద్దీన్ , సీఎన్ రెడ్డి , అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి సమావేశంలో చర్చించుకున్నట్లు తెలిపారు. విద్యావంతుడు, యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్తా ఉన్న నవీన్ యాదవ్ గారిని గెలుపుంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన యస్. సురుణ ఆదర్శ గౌడ్

**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ27**





చిన్నంబావి మండల నూతన ఎంపీడీవోగా యస్. సురుణ ఆదర్శ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని ఇన్‌కమ్ ట్యాక్స్ కార్యాలయంలో జీఎస్టీ విభాగంలో ఉద్యోగం చేస్తూ, గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమై, గ్రూప్-1 పరీక్ష ద్వారా ఎంపీడీవో హెూదా సాధించిన ఆయనకు ఇది తొలి పోస్టింగ్. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురుణ ఆదర్శ గౌడ్ మాట్లాడుతూ, మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక అధికారులు, సిబ్బంది, నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**-ఉద్దాల ఘట్టం ఉత్సవం**



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27**

నేడు కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను కనుల పండుగగా జరుగుతున్న సందర్భంలో వివరాల్లోకి వెళితే అమ్మపురం గ్రామంలో జాతర కొండల మధ్యలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి జాతర బ్రహ్మోత్సవాలను ఐదు లక్షల మంది భక్తులతో ఘనంగా నిర్వహించబడును దేవస్థాన చైర్మన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు మధ్య బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించబడును జాతర పోలీస్ యంత్రాంగం ఐదు లక్షలకు పైగా గుబ్బ హరికృష్ణ లడ్డు తయారీ లో నిమగ్నమైన బృందం పాలమూరు జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం రంగ రంగ వైభవంగా స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిట్టెం రామ్మోహన్ రెడ్డి దేవస్థాన కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతర మహోత్సవాలను నిర్వహించబడును.

## వీణవంక లో పట్టుబడిన11 ట్రాక్టర్ల ఇసుక వేలం

-ఆసక్తి గల వ్యక్తులు ఈనెల 28న వేలంలో పాల్గొనండి..

-మండల తహసీల్దార్ అనుపమ రావు..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 27 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల పరిధిలోని ఇటీవల కాలంలో అక్రమంగా తరలిస్తున్న 11 ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకోగా, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకువీణవంకతహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 28వ తేదీన 12 గంటల లోపు , ఆసక్తి గల వ్యక్తులు ఒక్క ట్రిప్పుకు 1800 రూపాయల చొప్పున, తహసిల్దార్ కార్యాలయంలో డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని మండల తహసిల్దార్ అనుపమ రావు ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ముర్కి కాలువల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి

మొగుడంపల్లి మండల పత్రిక ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:



గుడుపల్లి గ్రామంలోని ముర్కి కాలువలు మధ్యంతరంలో నిర్మాణ పనులను గత ఎన్నో రోజుల నుండి ఆపేశారు. కనుక దాని వలన గ్రామం లోని ప్రజలు, చిన్న పిల్లలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు, గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే కాలువలు నిర్మించడం జరుగుతుంది కావున ఇబ్బందులు వలన వెంటనే ముర్కి కాలువల నిర్మాణం పూర్తిచేయాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలి

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్

తిరుమలాయపాలెం అక్టోబర్ 26 (మనం న్యూస్ )



మన ప్రియతమ నాయకులు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ను తిరుమలాయపాలెం మండల కేంద్రం లో మంగళవారం ఉదయం 10 గంటలకు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు హాజరై పొంగులేటి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ కోరారు.

## యాసంగి బోనస్ డబ్బులు పడేదాకా ఐకెపిలను ఆపాలి అన్నెం అంజిరెడ్డి

కోదాడ:అక్టోబర్ 27(తెలంగాణ పత్రిక)



యాసంగి బోనస్ డబ్బులు రైతులకి తక్షణమే వేసి ఖరీఫ్ వడ్లను తీసుకోవాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన అంజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని యాసంగి వడ్లకు ఇంతవరకు వేయలేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం అధికారుల నిర్లక్ష్యమా అని అన్నారు. ఖరీఫ్ పంట కొనుగోలు కంటే ముందే యాసంగి బోనస్ రైతులకు వేయాలని అన్నారు. రైతులు సన్న రకం దాన్యం వేయడం వలన పెట్టుబడి ఎక్కువ వస్తుందని అన్నారు. తక్షణమే యాసంగి బోనస్ వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.

## పురుగుల మందు తాగి ఇంటర్ విద్యార్థి ఆత్మ హత్య

-బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమకాంత్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 27)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన పిట్టల ఆదిత్య(18), తండ్రి మల్లేశం, అనే వ్యక్తి అలుగునూర్ లోని ఎస్ ఆర్ కాలేజీ లో హాస్టల్లో ఉండి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పండుగ కొసం ఇంటికి వచ్చిన అతడు తిరిగి హాస్టల్ కు వెళ్ళడం ఇష్టం లేక ఈ రోజు ఉదయం సుమారు 10:30 గంటలకు బోయినిపల్లి గ్రామ శివారు లోని గంగిపెల్లి మొండయ్య, అనే వ్యక్తి యొక్క పొలం వద్ద పత్తి పురుగుల మందు త్రాగగా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ఆసుపత్రి కి తరలించగ అక్కడ చికిత్స పొందుతూ ఈ రోజు మధ్యాహ్నం ఆదిత్య,మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

# వద్దురా నాయనా గుంతల పాలన

-కొత్తగూడెం నియోజకవర్గంలో పాడైన రోడ్లను బాగు చేయాలి

-తట్టెడు మట్టి పొయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి నోచుకోని తెలంగాణ ప్రజలు

-కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, కాపు సీతాలక్ష్మి డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 27 (తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి పై పడ్డ గుంతల వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ మీద పెట్టే శ్రద్ధ ప్రజా పాలన మీద లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 22 నెలల కాలం గడుస్తున్న పాడైన రోడ్ల వద్ద తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని మండి పడ్డారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన ఉంటేనే రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని చెప్పారు. శాశ్వత ప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని అన్నారు. పాడైన రోడ్లను బాగు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామిని అమలు చేయలేదని, 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను దగా చేశారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, చదువుకునే విద్యార్థినికి స్కూటీలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, పెన్షన్ల పెంపు, మహిళలకు రూ.2500 వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. తక్షణమే రోడ్లను బాగు చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, లక్ష్మీదేవి పల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ నాయక్, బాబుజానీ, మధు, నిజాం, హైమద్, అశోక్, రాసపల్లి శీను, సురేందర్, బాబా, అమన్, మనోజ్, యుగంధర్, చందు, షణ్ముఖ సాయి, అబ్బు, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

-మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు

-నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి

-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

-ఐడ్గీణ్తో A4 జుద్యం దుకాణాల ఖేండర్ లక్కీ ్వడా

సిరిసిల్ల ప్రతినిధి , అక్టోబర్ 27,తెలంగాణ పత్రిక




మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు.జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు.మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు.డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది

-కమిషన్ల కోసమే.. అభివృద్ధి ఆపారు

-24 నెలలు కావస్తున్నా పెబ్బేరుకు ఏం డెవలప్మెంట్ చేశారు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 27:



పెబ్బేర్ నుండి వనపర్తికి వెళ్లే బీటీ రోడ్ విస్తరణ పెండింగ్ పనులు పూర్తిచేయాలని బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, పెబ్బేరు పట్టణంలో నిధులు ఉన్న ఆగిపోయిన పనులను వెంటనే చేపట్టాలి పెబ్బేరు నుండి వనపర్తికి పోవు బీటీ రోడ్డు డ్రైనేజీ సెంట్రల్ లైటింగ్ కరెంటు స్తంభాలా షిఫ్టింగ్ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలి, వనపర్తి రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి. విలేకరుల కాలనీ నుండి వనపర్తి రోడ్డు వరకు గల 6 ఎకరాల 30 గుంటలలో లేఅవుట్ డెవలప్మెంట్ చేసి రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్లాట్ల పట్టాల పంపిణీ చేయాలి, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ డెవలప్మెంట్ చేపట్టాలి వెంటనే ప్రారంభించాలి, ఆగిపోయిన మున్సిపల్ వాహనాలను వెంటనే వాడుకలోకి తేవాలి, ఆగిపోయిన మున్సిపల్ ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను రిపేర్ చేసి వెంటనే వాడుకలోకి తేవాలి,మున్సిపల్ షాంపింగ్ కాంప్లెక్స్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు అగ్రిమెంట్ అయిన పనులను వెంటనే చేపట్టాలి, మున్సిపాలిటీ క్రీడా మైదానాన్ని వాడుకలోకి తేవాలి, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ వైస్ చైర్మన్ కర్రే స్వామి సత్యరెడ్డి పెద్దింటి వెంకటేష్ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి పార్వతి గోపి బాబు రామకృష్ణ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విస్వరూపం సుదర్శన్ రెడ్డి శంకర్ నాయుడు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్ గట్టయ్య సొప్పరి, బీచ్పల్లి సాయిరెడ్డి, మేకల ఎల్లయ్య, సురేష్, పర్వతాలు, శాంతన్న, వేణు, ప్రకాష్, మహాదేవుడు, మధు, మొగులయ్య బసరాజు గౌడ్, నరేష్, కే బాలస్వామి, వీరస్వామి జ్యోతి భారతి అఖిల్ చారి నాగిరెడ్డి వేణు, రాజు, సీకే, రాము, రమేష్, ఉమ్మడి మండల బిఆర్ఎస్ నాయకులు, శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు, జానంపేట తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి,జానంపేట చాపల పర్వతాలు, శేరుపల్లి అర్జున్ యాదవ్, వెంకటేష్ నాయుడు, కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

-బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు,

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి 27 తెలంగాణ పత్రిక



కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు.మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు.డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్ సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి...





**-డిసిపి సాధన రష్మీ పెరుమాళ్**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:**

సమాజంలో శాంతి భద్రతలను కాపాడే సమయంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలు మరువలేనివని డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ అన్నారు. పోలీసులు అమరుల సంస్కరణ దినోత్సవంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కాంటినెంటల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్లలో మెగా రక్తదాన శిబిరాలు పాటు సోమవారం మారేడుపల్లి లోని పద్మశాలి కళ్యాణ మండపంలో ఉత్తర మండల డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో ఉత్తర మండలంలోని 11 పోలీస్ స్టేషన్ లకు సంబంధించి ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరాన్ని డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ హాజరై ప్రారంభించారు.. అనంతరం ఉత్తర మండలం పరిధిలోని బోయిన్ పల్లి, తిరుమలగిరి,కారా?నా,బొల్లారం పోలీస్ స్టేషన్లకు చెందిన ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కానిస్టేబుళ్ళు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది తో పాటు యువ వాలంటీర్లకు కూడా డిసిపి లక్ష్మీ పెరుమాళ్ ప్రశంస,ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ రక్త దాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. రక్తదానం చేయడం మూలంగా అత్యవసర సమయాలలో ఉన్న వారిని ఆదుకున్న వారవుతారని సాధన రష్మీ పెరుమాళ్ తెలియజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కాంటినెంటల్ ప్రతినిధులు మాట్లాడుతూ దాదాపు గా 500 యూనిట్ల రక్తాన్ని ఈ క్యాంపు ద్వారా సేకరిస్తున్నట్లు తెలియజేశారు. శిబిరానికి కళాశాల విద్యార్థులతో పాటు పలువురు యువకులు రక్తదాతలుగా రావడం అభినందనీయమని,. ఈ సందర్భంగా అందరూ రక్తదానం చేయుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినందుకు మీ అందరికీ డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసిపి,ఉత్తర మండల డివిజన్ల ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు,పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు..

# లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక

**-సూర్యాపేట జిల్లాలో 93 షాపులు లక్కీ డ్రా ద్వారా ఎంపిక**

**-93 మద్యం దుకాణాలకు 2771 టెండర్ల దాఖలు**

**-ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణాలు నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

**సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 27**




సూర్యాపేట జిల్లాలో మద్యం దుకాణాలు లక్కీ డ్రా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో సోమవారం లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025- 27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాప్ లు,ఎస్సీ లకు 10 షాప్ లు , ఎస్ టి లకు చెందిన 3 షాప్ లు రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26 వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. లక్కీ డ్రా లో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1 వ తేదీ నుండి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చుని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలో గా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సి ఐ లు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు. జారీ చేసిన వారు, జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట

# విద్యార్థులు సామాజిక క్రమశిక్షణతో మెలగాలి

**-ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభోత్సవం**

**అక్టోబర్ 27 తిరుమలాయపాలెం (తెలంగాణ పత్రిక)**




ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపల్ డి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈసమావేశంలో డిస్టిక్ ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలని సూచించారు. మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిని కె.శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు. జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో క్రమశిక్షణతో వారం రోజులపాటు పూర్తి చేయాలని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాజారాం పాల్గొని సైబర్ నేరాలపైన అవగాహన కల్పించారు. ఈ యొక్క ఎన్ఎస్ఎస్ క్యాంపుకు సుమారు 43 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు గుర్రం అచ్చయ్య, బందెల వెంకయ్య, ఎడ్లపల్లి వెంకట రామయ్య, చావా యాదయ్య, మందటి నాగమణి, రెంటాల వెంకన్న, గ్రామ కార్యదర్శి జై శ్రీలక్ష్మీ, రామయ్య అనేక మంది గ్రామ పెద్దలు హాజరై విద్యార్థినిలకు సలహాలు సూచనలను ఇవ్వడం జరిగినది. ఈవారం రోజులు చేపట్టబోయే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపుకు గ్రామ పెద్దలు, ప్రభుత్వ అధికారులు,పోలీస్ డిపార్ట్మెంట్ వారు సహకరించి ఈ ఎన్ఎస్ఎస్ క్యాంపును దిగ్విజయం చేయాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.చంద్రకళ, జి. వెంకటేశ్వర్లు,కళాశాల అధ్యాపకులు ఐన రాజారత్నం, సుమామాలిని, నాగలక్ష్మి, వేంకటలక్ష్మి స్వరూప, భవాని తదితరులు పాల్గొన్నారు.

# వే బ్రిడ్జి నిర్వాహకుల లూటీపై రైతుల ఆగ్రహం

**-50 రూపాయల బదులు 100 రూపాయలు వసూలు**

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:**




ఏన్కూరు మండలం పరిధిలో రైతుల వద్ద నుండి వే బ్రిడ్జి నిర్వాహకులు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వాహనానికి 50 రూపాయలు మాత్రమే వసూలు చేసేవారు. కానీ ఇప్పుడు ఎటువంటి అధికారిక ఆదేశాలు లేకుండా ఒకే సారి ఛార్జీలను 100 రూపాయలకు పెంచి రైతులపై భారాన్ని మోపుతున్నారు. రైతులు చెబుతున్నదేమిటంటే ు "మేము పంట పండించడానికి ఎంత కష్టం పడుతున్నామో ప్రభుత్వం కూడా తెలుసు. ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులు అన్నీ పెరిగాయి. ఇప్పుడు పంటను అమ్మడానికి తీసుకెళ్లినా వే బ్రిడ్జి వద్ద అదనపు వసూళ్లు చేస్తున్నారు. ఇది మాకు మరో భారం" అని వాపోతున్నారు. వే బ్రిడ్జి నిర్వాహకులు రైతుల నిరసనలను పట్టించుకోకుండా "రేట్లు పెరిగాయి" అనే పేరుతో అదనపు వసూళ్లు కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారం మీద సంబంధిత అధికారులు దృష్టి సారించాలని, రైతులకు అన్యాయం జరుగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. స్థానిక ప్రజలు కూడా దీనిపై స్పందిస్తూ, "ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేట్ల ప్రకారం మాత్రమే వసూళ్లు జరగాలి. ఎవరికీ అదనపు డబ్బులు వసూలు చేసే అధికారం లేదు. ఇలాంటి దందాలను నిలువరించకపోతే రైతులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటారు" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు ఈ అంశంపై పరిశీలించి, రైతులపై జరుగుతున్న లూటీని అరికట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**-బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్**



**నర్సంపేట అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక :**

నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వీ అధ్యక్షులు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా..ఈ నెల 29న రాష్ట్ర బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిర్వహించే "హలో విద్యార్థి చలో కలెక్టరేట్" ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్వి డివిజన్ కన్వీనర్ సదిరం వినయ్ - నర్సంపేట పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు దేవోజు హేమంత్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ద సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం..ఈ నెల 29న నిర్వహించే " చలో కలెక్టరేట్ ముట్టడి " కార్యక్రమాన్ని నర్సంపేట నియోజకవర్గం లోని విద్యార్థులతో కలిసి విజయవంతం చేస్తామని పిలుపునిచ్చారు, పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది..విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి అన్నారు ..విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ,కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు..పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు అని తెలియజేశారు ...ఈ కార్యక్రమంలో బానోతు ప్రవీణ్, బానోతు జీవన్,భూక్య ప్రశాంత్, మంకిడి సూర్యప్రకాష్,మంకిడి వికాస్, మంకిడి వెంకటేష్, హరీష్, సోలం శ్రీకాంత్, శివశంకర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్టీసీ బస్సు బీభత్సం.. 15 గొర్రెలు మృతి



**తెలంగాణ పత్రిక/కొల్చారం:**

కొల్చారం లోతు వాగు ప్రాంతంలోసోమవారం దారుణ ఘటనచోటుచేసుకుంది. నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా గొర్రెల మంద పైకి దూసుకెళ్లడంతో 15 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ వాహనాన్ని ఆపి దిగిపోగా, సంఘటనా స్థలంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. రోడ్డు మధ్యలో మృతి చెందిన గొర్రెలు, గాయపడినవి పడి ఉండటంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. ప్రయాణికులు, స్థానికులు సంఘటన చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న కొల్చారం పోలీసులు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్ను పునరుద్ధరించారు. మృతి చెందిన గొర్రెల యజమాని ఆ దృశ్యం చూసి బోరున విలపించారు. మహబూబ్ నగర్ నుండి బతుకుదెరువు కోసం గొర్రెలు మేపడానికి వస్తే ఆర్టీసీ బస్సు ఢీకొని 15 గొర్రెలను మృతి చెందాయని గొర్రెల యజమాని దుఃఖించడం పలువురిని కంటతడి పెట్టించింది.

# కామారెడ్డిప్రజావాణి లో 106 దరఖాస్తులు

**-జిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి, అక్టోబర్ 27, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కామారెడ్డికలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఆయా శాఖలకు సంబంధించిన 106 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**ఆత్మకూర్ అక్టోబర్ 27, (తెలంగాణ పత్రిక):**
ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయుట%శీ% జరుగుతుందని స్థానిక సీఐ సంతోష్ ఓ ప్రకటన కూడా తెలిపారు. రక్తదాన శిబిరాన్ని డిపిఆర్ గార్డెన్స్ భూపాలపల్లి రోడ్ పరకాలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా18 సంవత్సరాలు నిండిన యువకులందరూ రక్త దానం చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులు సామాజిక క్రమశిక్షణతో మెలగాలి

**-ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభోత్సవం**



**అక్టోబర్ 27 తిరుమలాయపాలెం (తెలంగాణ పత్రిక)**
ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపల్ డి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈసమావేశంలో డిస్టిక్ ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలని సూచించారు. మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిని కె.శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు. జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో క్రమశిక్షణతో వారం రోజులపాటు పూర్తి చేయాలని విద్యార్థులకు ఉపదేశించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాజారాం పాల్గొని సైబర్ నేరాలపైన అవగాహన కల్పించారు.ఈ యొక్క ఎన్ఎస్ఎస్ క్యాంపుకు సుమారు 43 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు గుర్రం అచ్చయ్య, బందెల వెంకయ్య, ఎడ్లపల్లి వెంకట రామయ్య, చావా యాదయ్య, మందటి నాగమణి, రెంటాల వెంకన్న, గ్రామ కార్యదర్శి జై శ్రీలక్ష్మీ, రామయ్య అనేక మంది గ్రామ పెద్దలు హాజరై విద్యార్థినిలకు సలహాలు సూచనలను ఇవ్వడం జరిగినది. ఈవారం రోజులు చేపట్టబోయే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపుకు గ్రామ పెద్దలు, ప్రభుత్వ అధికారులు,పోలీస్ డిపార్ట్మెంట్ వారు సహకరించి ఈ ఎన్ఎస్ఎస్ క్యాంపును దిగ్విజయం చేయాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.చంద్రకళ, జి. వెంకటేశ్వర్లు,కళాశాల అధ్యాపకులు ఐన రాజారత్నం, సుమామాలిని, నాగలక్ష్మి, వేంకటలక్ష్మి స్వరూప, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ సి స్నేహితునికి ఆర్థిక సాయం



**నర్సంపేట/ దుగ్గొండి అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక**
నిమిత్తం ప్రియ మిత్రుడు ఎస్ఎస్ సి 2007-08 జవ్వాజి శివకుమార్ అనారోగ్యం ఉంటూ తమ హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మా మిత్ర బృందం తరఫున మా ప్రియ మిత్రునికి 19000/- రూపాయలను అందజేయడం జరిగింది . మన మిత్రునికి సహకరించిన ప్రతి ఒక్క మిత్రునికి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో మాతంగి రాజేందర్. మహేందర్ మునుకుంట నాగరాజు కొలువుల నాగరాజు నాగరాజు ఎస్.కె రబ్బాని పాషా

## ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ సహకారంతో

**-సి ఎస్ ఆర్ నిధుల ద్వారా శుద్ధ జల విత్తరణ కేంద్రం ఏర్పాటు**

**శివంపేట/తెలంగాణ పత్రిక 27:**



శివంపేట మండల కేంద్రంలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల వితరణ కేంద్రం ను ఫ్లెమింగ్ లాబొరేటరీస్ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి జి,రామ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శుద్ధ జల విస్తరణ కేంద్రంప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ధరణి శ్రీనివాస్ ఏజీఎం, జె,మనోహర్ హెడ్ హెచ్ ఆర్ జి,రాజేంద్ర సైట్ హెచ్‌ఆర్మరియు గ్రామ నాయకులు ఏ. శ్రీనివాస్ రెడ్డి ఈ,అశోక్ రెడ్డి తాజామాజీ సర్పంచ్ ,ఆర్. రామి రెడ్డి తాజామాజీ ఉప సర్పంచ్ రంగ సురేష్ గౌడ్, సిహెచ్ నరసింహ రెడ్డి , మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అధికారులను ఇంటికి పిలిపించుకుని అవమానిస్తారా?

**-తక్షణమే సీఎం విచారణ జరిపించాలి**
**-ఆ మంత్రులను బర్తరఫ్ చేయాల్సిందే**
**-రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి**
**-రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే పట్టింపు లేదా?**
**-పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు?**
**-తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా?**
**-ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలున్నారు**
**-మహిళలు కాంగ్రెస్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు**
**-నెలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పింది**
**-యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కు పాదం మోపండి**
**-రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలి**
**-కరీంనగర్ లో రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**-సర్దార్ వల్లభాయిపటేల్ 150 ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపు**
**-ప్రతి ఒక్కరూ సర్దార్ పటేల్ చరిత్ర తెలుసుకోవాలని విజ్ఞప్తి**
**-"సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్" పోస్టర్ ను విడుదల చేసిన కేంద్ర మంత్రి**






**తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:**
కరీంనగర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. అలాంటి మంత్రులను కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను చంపినా, హత్యాయత్నం చేసే స్థాయికి పెట్రేగి పోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందన్నారు. జూబ్లిహిల్స్ లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి రావాలంటే యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న నేపత్యంలో సోమవారం కరీంనగర్ లోని మేరా యువ భారత్ కార్యాలయంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్ జన్మించి ఈనెల 31 నాటికి 150 ఏళ్లు. సర్దార్ వల్లభాయి పటేల్ ఆనాడు దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేశారు. భారత్ తోనే కాదు... తెలంగాణతోనూ ఉన్న అనుబంధం గురించి ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం కూడా ఉంది. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించింది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి పాదయాత్రలు చేయాలని సంకల్పించింది. సర్దార్ పటేల్ జన్మస్థలమైన కరంసాద్ నుండి స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (కేవాడియా) వరకు మొత్తం 152 కి.మీ.ల మేరకు జాతీయ పాద యాత్ర (నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు) నిర్వహిస్తారు. ప్రధానమంత్రి మోదీ ఒకరోజు జాతీయ పాదయాత్రలో పాల్గొంటారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో "సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో నేనూ పాల్గొంటాను. సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా. రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను రాత్రి పూట ఇండ్లకు, ఆఫీసులకు పిలిపించుకుని వేధిస్తున్నరని ఆరోపణలు వస్తున్నాయి. పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. కష్టపడి చదువుకుని ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్న మహిళలను గౌరవించాల్సింది పోయి అవమానించేలా వ్యవహరించడం సరికాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విచారణ జరిపించి నివేదిక తెప్పించుకోవాలి. బాధ్యులైన మంత్రులను బర్త్ రఫ్ చేయాలి. ఇప్పటికే కాంగ్రెస్ పాలన అంటేనే మహిళలు అసహ్యించుకునే పరిస్థితి ఉంది. అవినీతి, అరాచకాలు జరుగుతున్నాయి. ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారు. ముఖ్యంగా మహిళలకు ప్రతినెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మోసం చేశారు. వీటికి తోడు శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నాయి. సాక్షాత్తు పోలీసులపై దాడులు చేస్తున్నరు. మొన్న నిజామాబాద్ లో మజ్లిస్ రౌడీషీటర్ కానిస్టేబుల్ ను చంపేశారు. నిన్న హైదరాబాద్ నడిబొడ్డున డీసీపీ చైతన్య, కానిస్టేబుల్ పై ఎంఐఎం రౌడీషీటర్ దాడి చేసి హత్యాయత్నం చేసినా దిక్కు లేదు. గోరక్షులపై కాల్పులు జరిపి చంపేందుకు యత్నిస్తున్నారు. మేం బాధితులకు అండగా వెళ్లి పోలీసులను పరామర్శిస్తే... మజ్లిస్ నేతలు మాత్రం రౌడీషీటర్లను పరామర్శిస్తూ వారికి కొమ్ము కాస్తున్నారు. ఎంఐఎం ఓట్ల కోసం జూబ్లీహిల్స్ లో గెలవడానికి ఆ పార్టీ కాళ్లు మొక్కుతున్నరు. ఆనాడు బీఆర్ఎస్ కూడా ఎన్నికల్లో గెలిచేందుకు కాళ్లు మొక్కిన దుస్థితి. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడల్లా ఎంఐఎంను పెంచి పోషిస్తున్నాయే శాంతి భద్రతలు పట్టడం లేదు. అందుకే ఆ పార్టీ ల కోసం ఒవైసీ బీహార్ ను వదిలి జూబ్లిహిల్స్ లో తిష్టవేసి ముస్లిం ఓట్ల కోసం ప్రచారం చేస్తున్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం మానుకోవాలి. డీసీపీ చైతన్యపై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్ పై కఠినాతి కఠినంగా చర్యలు తీసుకోవాలి. యూపీ ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలి. అక్కడ రౌడీషీటర్లకు బెయిల్ వచ్చినా బయటకు రాకుండా జైల్లోనే ఉండే పరిస్థితి. అట్లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటే తప్ప రౌడీషీటర్లను కంట్రోల్ చేయాలి. దురదృష్టం ఏమిటంటే.... రాష్ట్ర ముఖ్యమంత్రే నక్సలిజం నా ఫిలాసఫీ అంటారు. ఒవైసీ మంచోడని అంటారు. అక్బరుద్దీన్ ఒవైసీ కొడంగల్ లో పోటీ చేస్తే గెలిపిస్తానని అంటారు. హైదరాబాద్ నడిబొడ్డున డీసీపీపై హత్యాయత్నం జరిగినా పట్టించుకోరు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎంఐఎం వద్ద మోకరిల్లుతున్నరు. ఇది సరికాదు. శాంతిభద్రతలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

## ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకట స్వామి పుట్టినరోజు వేడుకలు

**-కేక్ కటింగ్, రక్తదానం చేసిన పలువురు కార్యకర్తలు, విద్యార్థులు**




**కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 27:**
ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకట స్వామి పుట్టినరోజు సందర్భంగా నేడు కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దాదాపు 100 మంది ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. 20 ఫీట్ల భారీ కటౌట్ కు గజమాలవేయగా యం.డి ఇమ్రాన్ కేక్ కట్ చేసి కార్యకర్తలు విద్యార్థులకు అందజేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మంచిర్యాల చౌరస్తాలోని లైఫ్ కేర్ రక్తదాన శిబిరంలో ఇమ్రాన్ తో పాటు దాదాపు నలభై మంది ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ విద్యార్థి యువ నాయకునిగా ఎన్ఎస్యుఐ లో రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న వెంకట స్వామి గారు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి హక్కుల కోసం నిరంతరం కష్టపడుతూనే ఉన్నారని, ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంలో ఎన్ ఎస్ యు ఐ తరఫున బరిలో నిలువనున్న కార్యకర్తలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించి రాజకీయాల్లో ప్రోత్సహించే ప్రయత్నం చేయడం అభినందనీయమని, ఇలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉంటారని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ఆలోచనలను అందిపుచ్చుకున్న వెంకటస్వామి లోక్ సభ ప్రతిపక్షనేత యువ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్ ఎస్ యు ఐ విభాగాన్ని బలోపేతం చేయడంతో పాటు యువతకు విద్యార్థులకు అండదండగా ఉంటున్నారని అలాంటి నాయకులు మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని వారు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఫైజాన్ షా ఖాన్, సాయికుమార్, విక్రమ్, అయాన్ ఉద్దీన్, రిషి, ప్రిన్స్, ప్రానిక్, అక్మల్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రహారి గోడ నిర్మాణానికి శ్రీకారం

**పరకాల నియోజకవర్గం అక్టోబర్ 27 తెలంగాణ పత్రిక**
కొమ్మాల గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆలయ ప్రహారి గోడ నిర్మాణ కార్యక్రమానికి సోమవారం రోజు శ్రీకారం చుట్టారు. ఈ ప్రహారి గోడ నిర్మాణం కోసం దాతగా అల్లం బాల కిషోర్ రెడ్డి ముందుకు వచ్చి సుమారు రూ.3 లక్షల వ్యయంతో ఈ పుణ్యకార్యాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లం మారి రెడ్డి , వీరగోని



రాజ్‌కుమార్ , రాడం భారత్ హాజరై కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా మార్చారు. ఈ



కార్యక్రమంలో కొమ్మాల గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు